ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 29 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 202 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:22 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

ముంబై, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు.

మిగతా 2లో..

## ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం

రాంచి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి): జార ండ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. రాంచీ లో జరిగిన

మిగతా 2లో..

# ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడం

## తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి

## పిల్లల ఆహారంపై నిర్లక్ష్యంచేస్తే కఠినచర్యలు

## జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



- ఫుడ్‌పాయిజన్‌పై స్పందించిన సీఎం
- ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- మెనూ అమలు, సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు
- ఒక్కో హాస్టల్ కు ఒక్కో ఇన్చార్జీ అధికారి నియామకం
- తనిఖీలు చేసి రిపోర్ట్ ఇవ్వాలని సర్కారు ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళు ,, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాం శాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉ న్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అల క్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా

మిగతా 2లో..

## ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్

- ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు
- తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు అలర్ట్
- మార్కుల విధానంలో భారీ మార్పులు
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే ఆమలు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి.



ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కానికి ప్రభుత్వం చర్యలు

- అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిల్లో దరఖాస్తుల పరిష్కారం
- భూపరిపాలన విభాగం మార్గదర్శకాలు జారీ
- సర్క్యులర్ జారీచేసిన నవీన్ మిట్టల్

హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు



చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరి పాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్‌వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు.

మిగతా 2లో..

## మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

- ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు
- రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
- రూ.17.50 కోట్లు కేటాయింపుకు అడుగులు
- గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో..

మిగతా 2లో..

## ప్రధాని హత్యకు ప్లాన్ అంటూ ఫోన్‌కాల్

### అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

## మరో 3 లక్షల మందికి త్వరలో రుణమాఫీ

### ఈనెల 30న ఖాతాల్లోకి డబ్బులు

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,నవంబర్ 28 (ప్రజాజ్యోతి): రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన%ా%పలు కారణాలతో రుణమాఫీ జరగని 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు. రుణమాఫీకి రూ. 18 వేల కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో



పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని%ా% తప్పులను సరిచేశారని వివరించారు. వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు చేస్తామని స్పష్టం చేశారు. కాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అధిక సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం.. వారి వివరాలను సేకరించింది. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలలపాటు సమయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్ ను వర్తింపజేయనుంది.

## మరోసారి ఢిల్లీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి


### నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

## పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

### తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
### కేఏ పాల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన



పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

# మేనిఫెస్టోలో ప్రగల్బాలు... అమలులో మాత్రం శూన్యం

- సక్కగా నడిచే సూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం
- విద్యార్థులకు పురుగులన్నం పెడుతున్న సర్కార్
- మూసీ ప్రాజెక్టుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

## బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు



హైదరాబాద్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): ప్రతి చిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్‌లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్ఠిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే

మిగతా 12లో..

## నేడు దీక్షా దివస్..

### తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు
### అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

హైదరాబాద్,నవంబర్ 28 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్దపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్,

మిగతా 12లో..

## యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

### మొదటి స్థానంలో నిలిచిన రోహిత్ ధోండ్గే
### వరుసగా రెండు, మూడు స్థానాల్లో హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్

న్యూఢిల్లీ, నవంబర్ 28(ప్రజాజ్యోతి): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ 2024 రాసిన అభ్యర్థుల మార్కులను గురువారం విడుదల చేసింది. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్, 2024క

మిగతా 12లో..

## దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

### దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం
### మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ. 6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉ ఒడటం కష్టమే.

మిగతా 12లో..

# సంపాదకీయం

## బంగ్లాదేశ్‌లో మైనార్టీలను తరిమివేసే విద్వేష క్రీడ!

ఈ ఏడాది జులైలో ప్రధాని షేక్ హసీనా అధికారం నుంచి వైదొలిగిన నాటి నుంచి బంగ్లాదేశ్ లోని హిందూ మైనార్టీలు లక్ష్యంగా తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. హసీనాను దించివేసే క్రమంలో మొదలైన అల్లర్లు, దారుణాలు పెరుగుతున్నాయే కానీ తగ్గ లేదు. హిందవులు లక్ష్యంగా ఈ అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ ఆ దేశంలో మైనారిటీల దుస్థితికి తాజా ఉదాహరణ. మైనారిటీల హక్కుల కోసం గళం విప్పే దాస్ బంగ్లాదేశీ జాతీయ పతాకాన్నిఅవమానించారంటూ దేశద్రోహ నేరం మోపారు. ఆయనను అరెస్ట్ చేసి, బెయిలివ్వకుండా కస్టడీకి పంపారు. అంతేకాదు, అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం(ఇస్కాన్)పై నిషేధం విధించనున్నట్టు బంగ్లా సర్కార్ ప్రకటించింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ కొనసాగుతోందని అటార్నీ జనరల్(ఏజీ) వెల్లడించారు. ప్రభుత్వం ఇస్కాన్ ని మత సంస్థగా పేర్కొంది. చిన్మయ్ అరెస్టు నేపథ్యంలో ఈ ప్రకటన తీవ్ర దుమారం రేపుతోంది. ఇస్లాం అధికారిక మతమైనా, లౌకికవాద, ప్రజాస్వామ్య దేశంగా, సమానత్వానికి రాజ్యాంగ బద్ధులమని చెప్పుకొనే బంగ్లా ఆ మాటకు తగ్గట్టు వ్యవహరించడం ఎప్పుడో మానేసింది. అందుకు తగ్గట్టే తాజాగా 'ఇస్కాన్'ను ర్యాడికల్, మత ఛాందసవాద సంస్థ అని బంగ్లా అటార్నీ జనరల్ అభివర్ణించడం ఆందోళనకరం. ఆధ్యాత్మిక చైతన్యం, పీడిత జన సముద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాల్లో పనిచేస్తున్న ఒక సంస్థపై అలాంటి నిర్ణయం తీసుకోవాలనుకోవడం బుద్ధిలేని పని. మరోవైపు, చిన్మయ్ అరెస్టును భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్‌ను తలపిస్తోందని అధికార బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ÷-రస్తుతం బంగ్లాదేశ్‌లోభారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచే కార్యక్రమం నడుస్తోంది. తీవ్రవాద శక్తులను ప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచక రాజ్యంగా మారుస్తున్నా యన్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకు కారణమని చెప్పాలి. హిందూ, బౌద్ధ దేవాలయాలపై దాడులు తరచూ జరుగుతున్నాయి. దేశంలో ఏదో ఒక చోట మైనార్టీలు, ముఖ్యంగా హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. షేక్ హసీనా రాజీనామా అనంతరం.. గతంలో నిషేధానికి గురైన 'బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ' వంటి తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతున్నాయి. ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావజాలం పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. హసీనా వెళ్లిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ శూన్యత ఏర్పడింది. అదే సమయంలో తీవ్రవాద సంస్థలు మళ్లీ రెచ్చిపోతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వీటిలో విదేశీ జోక్యం ఉందనే వారి వాదనను కొట్టిపారేయలేము. ఢాకాలోని పాక్ రాయబార సంస్థ ముందు చోటుచేసుకుంటున్న కార్యకలాపాలు ఇందుకు ఉదాహరణ. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందనేది బహిరంగ రహస్యం. మైనారిటీలను పూర్తిగా తరిమేసి, బంగ్లాను హిందూ రహిత దేశంగా మార్చాలనే కుట్ర దీని వెనక ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ అల్లర్లు, అల్పసంఖ్యాక హిందువులపై దాడుల వెనుక మత ఛాందస జమాతే ఇస్లామీ ఉందనేది స్పష్టం. హసీనా సర్కారు కాలంలో నిషేధానికి గురైన ఈ ర్యాడికల్ గ్రూపు, అలాగే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)లు యూనస్ యంత్రాంగంలో భాగమే. అసలు ఈ ప్రయత్నమంతా ఇస్లామిక్ షరియత్‌ను ప్రవేశపెట్టి, బంగ్లాదేశ్‌ను ప్రజాస్వామ్య ఎన్నికలు, పార్లమెంట్‌తో పని లేని దేశంగా మార్చాలనే వ్యూహంలో భాగమని ఒక వాదన వినిపిస్తోంది. మరోవైపు, జూలై నాటి ప్రజా ఉద్యమంతో ఆఫ్ఘనిస్తాన్ లాగానే బంగ్లాను తమ ప్రయోగశాలగా చేసుకోవాలని పాశ్చాత్య ప్రపంచం భావిస్తున్నట్టుంది. అప్పుడిక బంగ్లా మరో తీవ్రవాద కేంద్రంగా మారే ప్రమాదముంది. అది భారత్‌కే కాదు... యావత్ ప్రపంచానికి నష్టం. నిజానికి, ఆసియా ? పసిఫిక్ కూటమిలో బంగ్లాను భాగం చేసుకొని, లబ్ధి పొందాలని అమెరికా భావించింది. హసీనా సర్కార్ అందుకు ఒప్పుకోకపోవటంతో అది కుదరలేదు. మొన్నటి అమెరికా ఎన్నికల్లో ట్రంప్ గెలవడం బంగ్లాకు చెడు పరిణాయం. మధ్యంతర సర్కార్ సారథి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ కు ట్రంప్ ద్వేషి గా పేరుంది. ట్రంప్ పగ్గాలు చేపట్టాక బంగ్లాపై కఠినవైఖరి అవలంబిస్తారని యూనస్‌కు తెలుసు. అందుకే, ఆలోగా మైనారిటీలపై అల్లర్లను ఆఖరి అస్త్రంగా చేసుకున్నారనే వాదన కూడా ఉంది. 1930లో బంగ్లాలో 30 శాతం పైగా ఉన్న హిందువులు ఇప్పుడు కేవలం 8 శాతానికి పడిపోయారనే వాస్తవం అక్కడ జరుగుతుందో చెప్పకనే చెబుతోంది. ప్రాణ భయంతో బతుకుతున్నఅక్కడి హిందువులను కాపాడేందుకు భారత ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరిం చాల్సివుంది. కేవలం మాటలకు పరిమితం కాకుండా చేయగలిగినదంతా చేయాలి. యూనస్ సర్కార్‌పై అంతర్జాతీయంగానూ ఒత్తిడి తేవాలి.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కానికి ప్రభుత్వం చర్యలు

మొదటిపేజీ తరువాయి..

అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన ధరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం




తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాళా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

# ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడం

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల



సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.

# మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?

### బీజేపీ వద్దే కీలక మంత్రి పదవులు!
### శివసేనకు 12 మందికి మంత్రి పదవులు
### అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9మంత్రి పదవులు

ముంబై, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్



ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ ప్రధాని మోదీ తమ కుటుంబ పెద్ద అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ నాయకత్వం తనను అడ్డంకిగా భావించరాదని ఆయన అన్నారు. తన వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏదైనా సమస్య వస్తుందని ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం తనకు ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పానని షిండే వెల్లడించారు. "నన్ను అడ్డంకిగా చూడొద్దని ప్రధాని మోదీకి, అమిత్ షాకు చెప్పాను. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటాను" అని చెప్పారు. మహారాష్ట్ర సీఎం పదవికి సంబంధించి బీజేపీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ మద్దతు ఇస్తుందని షిండే చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి తను, శివసేన కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. తాను సామాన్యుడిగానే పనిచేశానని, తనను తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిగా భావించలేదని షిండే అన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, రాష్ట్ర ప్రజల బాధలు, కష్టాలను అర్థం చేసుకోగలనని, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. ఒక సీఎంగా శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే, ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించానని చెప్పారు. "గత రెండున్నరేళ్లలో నేను చేసిన పనులతో చాలా సంతృప్తిగా ఉన్నాను. నేను కలత చెందే రకం కాదు. ప్రజల కోసం పోరాడే, పోరాడే వ్యక్తిని" అని ఆయన అన్నారు. ఏక్ నాథ్ షిండే బుధవారం మళ్లీ ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీ , అమిత్ షాలతో మహాకూటమి మిత్రపక్షాల సమావేశం కూడా జరగనుంది. కాగా, సీఎం పదవిపై ఏక్ నాథ్ షిండే వైఖరికి మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్ కులే కృతజ్ఞతలు తెలిపారు. "ఆయన ఎప్పుడూ కేంద్ర నాయకత్వాన్ని గౌరవించారు. పాటించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన ప్రతి సూచనను ఆయన పాటించారు. ఆయన నిజమైన మహాకూటమి నాయకుడిగా వ్యవహరించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు, అభినందనలు" అన్నారు.

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

### రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!
### పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు

హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.



డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి..

పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉదన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

## ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇటీవలే జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 81 నియోజకవర్గాలకు గానూ జేఎంఎం కూటమికి 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.

## మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

మొదటిపేజీ తరువాయి..

జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

## ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

### దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..
### కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్

హైదరాబాద్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు.సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉపాసకులు

గద్వాల నవంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి): నంద్యాల జిల్లా సంజామల మండలం పేరుసోముల గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి విష్ణు కంటి క్షేత్రం ఉపాసకులు శ్రీ రామ్మోహన్ స్వామి గురువారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర




స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిజికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం స్వామివారి శేష వస్త్రం, చిత్రపటంలో స్వామీజీకి బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆదిశిలా క్షేత్ర మహిమను స్వామీజీకి వివరించారు. అలాగే బ్రహ్మోత్సవాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు దీక్ష దివస్ ను జయప్రదం చేయండి:మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్28: నారాయణపేట జిల్లా కొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో పార్టీ కార్యాలయాల్లో నేడు 29న దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించబడుతుంది కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు దీక్ష దివస్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు దీక్ష దివస్ కు పిలుపు ఇవ్వగ పార్టీ క్యాడర్ మొత్తం దీక్ష దివస్ లో పాల్గొంటారు. కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 60 ఎళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001



నాడు గులాబీ జెండాను ఎగురావేసిన నాయకుడు కెసిఆర్,అనే రాజకీయ మొక్క, నవంబర్ 29,2009న కెసి ఆర్ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్రానికి మలుపు తిప్పిందని తెలిపారు..దరిమిలా కె సి ఆర్ దీక్ష తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు నాంది పలికిందని,అందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాలలో పార్టీ కార్యాలయాల్లో దీక్ష దివస్ చేయాలని. ముఖ్యంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్నా దీక్ష దివస్ ను కొత్తపల్లి మండల పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు



వంగూరు, నవంబర్ 28(ప్రజాజ్యోతి ): ఈనెల 29న జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారని తెలిపారు. కావున జిల్లా మరియు అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు. తెలియజేయడం జరిగింది.

## దేశిటిక్యాల పాఠశాలకు బెంచీల వితరణ

నాగర్ కర్నూల్, నవంబర్ 28(ప్రజా జ్యోతి): నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేషి టిక్యాల యుపిఎస్ పాఠశాల పూర్వ



విద్యార్థి దూరెడ్డి లక్ష్మారెడ్డి దంపతులు తన తండ్రి కీర్తిశేషులు దూరెడ్డి జంగి రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలకు 28 డ్యూయల్ డెస్క్ బెంచీలను వితరణ చేసారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు శారద,శ్రీనివాస్ రెడ్డి,విద్యర్తుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామాలయంలో కార్తీక త్రయోదశి ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూల్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని గురువారం పరమశివునికి రుద్రాభిషేకం,నందీశ్వర స్వామీజీ అభిషేక పూజలు, దత్తాత్రేయ స్వామికి





పంచామృతాభిషేకం అష్టోత్తర నామ అర్చనలు ప్రత్యేక పూజలు ప్రత్యేకంగా నిర్వహించినట్టు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు,కరుణ శ్రీ,రామాలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, శారద,రాగిశెట్టి పుల్లయ్య,బాలసాగర్, మన్యపు రెడ్డి,నాగరాజు,రవీందర్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్28: నారాయణపేట జిల్లాలో విద్యార్థులకు మెనూ



ప్రకారం ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల( ఆనంద నిలయం), ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా స్థానిక ఎస్సీ ఆనంద నిలయానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ విద్యార్థినులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. వంట గదిలో నిల్వ ఉంచిన కూరగాయలను చూశారు. అనంతరం డార్మెటరీకి వెళ్లి విద్యార్థినులకు సరిపడా దుప్పట్లు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చివరగా వసతి గృహం లోని మెనూ బోర్డును చూసి గురువారం నాటి అల్పాహారం కిచిడి ఉండగా విద్యార్థినులకు జీరా రైస్ వడ్డించిన విషయాన్ని గుర్తించిన కలెక్టర్ అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు. . మెనూ ప్రకారం కాకుండా వేరే అల్పాహారం ఎలా ఇస్తారని నిలదీశారు. ఇకపై క్రమం తప్పకుండా మెనూ ప్రకారం నాణ్యత తో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. తినడానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థినులకు చెప్పారు. వంట చేసే సిబ్బంది కూడా పరిశుభ్రత పాటించాలని, వంట గది, కూరగాయలు, స్టోర్ గది శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వంట చేసే ముందు కూరగాయలు,బియ్యాన్ని శుభ్రంగా కడగాలని తెలిపారు. అనంతరం కలెక్టర్





సమీపంలోనే గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడి విద్యార్థులు తింటున్న అల్పాహారాన్ని పరిశీలించి, అల్పాహారం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అయితే బాలుర వసతి గృహా%శీ% లో మాత్రం కిచిడి ఉండటంతో ఇక్కడ మెనూ ప్రకారం ఇస్తున్నారు ?మరి బాలికల వసతి గృహా%శీ% లో ఎందుకు ఇవ్వలేదని మరోసారి వార్డెన్ ను ప్రశ్నించారు. వంటగది కి వెళ్లి సరకుల నాణ్యత ను చూశారు. వంట చేసే సిబ్బంది చేతి తొడుగులు, హెడ్ క్యాప్ లను ధరించి,శుభ్రమైన చేతులతో వంట చేయాలన్నారు. కాగా ఒకరిద్దరు విద్యార్థులు వసతి గృహం లో నీళ్ళు నాలుగు రోజులుగా రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి నీటిని సరఫరా చేయించాలని అక్కడి వార్డెన్ ను ఆమె ఆదేశించారు. అలాగే వసతి గృహాలకు బయటి నుంచి తెస్తున్న ప్యూరిఫైడ్ వాటర్ నమూనాలను తీసుకుని పరీక్ష చేయించాలని సూచించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి): మక్తల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పూలే చౌరస్తా నందు ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి కార్యక్రమంలో హాజరైన వివిధ ప్రజాసంఘాల,రాజకీయ పార్టీల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఆ తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జీవిత చరమాంకం వరకు కృషి చేసిన మహనీయుడు అని,1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు,కులాలకు చెందిన ప్రజలను కలుపుకున్నాడు. తన భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని మరియు విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఫూలే అని కొనియడడం జరిగింది. సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రెట్కతులు, కార్మికుల



సమస్యలు, బాధలు వివరించేవాడని తెలిపారు. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో ఫూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపెట్క పోరాడాలని నిశ్చయించుకున్నాడనీ, బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించి వారికోసం దేశంలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలలను ఏర్పాటు చేయడమైతేనేమి వితంతు మహిళలకు పునర్వివాహాలు చేయడమైతేనేమి గర్భిణీ స్త్రీల కోసం మొట్టమొదటిసారిగా బాలహత్య ప్రతిబంధ గృహాలను ఏర్పాటు చేసి వారిని చేరదీయడమైతేనేమి ఇలా సమాజంలో మానవులు సమానత్వంగా బతకాలని మానవ హక్కుల కోసం కొట్లాడిన గొప్ప సాంఘిక సంస్కర్త అని ఆయన ఆశ సాధనలో మనమందరం నడవాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్,ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఎరుకలి హక్కుల పోరాట నాయకుడు వెంకటాయ్య,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పొల్లప్ప,దత్తాత్రేయ అడ్వకేట్ లు,ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు జీర్ఘల్ నాగేష్, బి.సి.ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు గౌడ్, కోశాధికారి రంగప్ప యాదవ్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్,బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, మహాత్మ జ్యోతిబాపూలే సంఘ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, బెడ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు,టీవీవి రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్,కర్రెమ్ కృష్ణ, కర్రెమ్ లింగన్న,ఆర్.టి.ఐ నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కోల్పూర్ సంఘ కెవి నరసింహ,గోలపల్లి నారాయణ, రవికుమార్, ఎమ్మార్పీఎస్ లక్ష్మణ్,అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి,తేజ వర్ధన్, అక్షయ్ కుమార్ తేజ,సురేష్,అనిల్, రాంచందర్,దత్తాత్రేయ, రవికుమార్,జగ్గలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను త్వరగా సిద్ధం చేయాలి

### -గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు

నాగర్ కర్నూల్, నవంబర్ 28(ప్రజాజ్యోతి) నర్సరీలను త్వరగా సిద్ధం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు అన్నారు. గురువారం తాడూరు, కల్వకుర్తి, వంగూరు మండలాలలోని గ్రామాలలో నర్సరీ మరియు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు. తాడూరు మండల పరిధిలోని



గుంతకోడూరు, మేదిపూర్, ఆకు నెల్లికుదురు గ్రామాల నర్సరీలలో నింపుతున్న బ్యాగులను పరిశీలించి మట్టిలో ఎర్రమన్ను మరియు ఎరువు గులికలు గమాగ్జిన్ మోతాదులో కలిపి బ్యాగులను నింపి,అనాణ్యమైన విత్తనాలను బ్యాగులలో నింపాలని మరియు మట్టి నింపిన బ్యాగులకు నీళ్లు పోయాలని నర్సరీకి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కల్వకుర్తి మండలంలోని తాండ్ర నర్సరీని సందర్శించి త్వరగా బ్యాగ్ ఫీలింగ్ పూర్తి చేసి బ్యాగులలో నాణ్యమైన విత్తనాలను నాటాలన్నారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వడ్ల నాణ్యతను పరికరాలను పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. డిఆర్డిఏ వెంట ఏపీవో సిద్ధార్థ, నాగర్ కర్నూల్ సురేష్,వెలుగు ఏపిఎం, సీసీలు, వివిధ గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానం కొరకు విరాళం అందజేత

నాగర్ కర్నూల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీశైలం ఉత్తర ద్వారకంగా భాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రానికి గురువారం నిత్య అన్నదానం కొరకు కీర్తిశేషులు అమృతం మరియు కమల ఆచార్య డిండి వాస్తవులు వారి జ్ఞాపకార్థం కుమారుడు కోడలు కాసుల వెంకట చారి ధర్మపత్ని శోభారాణి అన్నదానం కొరకై 25వేల 116 రూపాయలు ఆలయ ఈవో శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందిందని భక్తుల కొరకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ ఈవో సిబ్బంది విరాళం అందజేసిన వారి కి ప్రత్యేక సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు



## నారాయణపేట జిల్లా నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం.గోవిందరాజులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్28: నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారిగా డాక్టర్ యం




గోవిందరాజులు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గురువారం సాయంత్రం నారాయణపేట కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఓ డాక్టర్ యం గోవిందరాజులకు కార్యాలయ పర్యవేక్షకులు నరసింహారెడ్డి, సెక్టోరియల్ అధికారులు, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్,వనపర్తి జిల్లాల డీఈవోగా పనిచేస్తూ బదిలీపై నారాయణపేట జిల్లాకు డీఈవోగా వచ్చారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది

### -నోడల్ అధికారి వెంకటరమణ

నాగర్ కర్నూల్,(టౌన్) నవంబర్ 28(ప్రజా జ్యోతి) ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని 18 సంవత్సరాల



నిన్నే నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. గురువారం స్విప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు డిఆర్డిఇ అధికారులు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ 18 ఏళ్ల వయస్సు పైబడిన యువకులు, ఓటు హక్కును పొందాలని ఓటు అనేది వజ్రాయుధమని ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తహసీల్దార్ త బిత, ఎంపీడీవో కోటేశ్వర్, భాస్కర్ రెడ్డి, డిఆర్డిఏ అరుణదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన విద్యతోనే అభివృద్ధి సాధ్యం

### -సుదీర్ఘకాలం పని చేయడం సంతృప్తినిచ్చింది

### -డిఇఓ గోవిందరాజులు

నాగర్ కర్నూల్, నవంబర్ 28(ప్రజాజ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లాలో సుదీర్ఘకాలం పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్తున్న డీఈఓ గోవిందరాజులు అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి బాధ్యతల నుండి జిల్లా కలెక్టర్ భదావత్ సంతోషం కలిసి రిలేవయ్యారు. డి ఈ ఓ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు



సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తికి మెరుగైన విద్య అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యా పరిరక్షణ కోసం తనతో పాటు కృషి చేసిన జిల్లా ఉపాధ్యాయులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఇక్కడ పనిచేసే అవకాశం రావడం సమర్థవంతంగా సుదీర్ఘకాలం డిఇఓగా పనిచేసే మధుర స్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులకు కార్యాలయ సిబ్బంది రానున్న రోజుల్లో జిల్లా ఉపాధ్యాయులకు మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిధిలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర ఉమ్మడి జిల్లాలో అత్యుత్తమ స్థానాలు సాధించడం పలు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు రూపొందించిన సైన్స్ కార్యక్రమాలు జాతీయస్థాయిలో గుర్తింపు తేవడం బదలీలు, పదోన్నతులు, డీఎస్సీ నియామకాలు పాదదర్శకంగా చేపట్టడం లాంటి ఎన్నో కార్యక్రమాలు తనకి ఎంతోగానో సంతృప్తిని ఇచ్చాయని అన్నారు. అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు, విద్యార్థులకు డీఈవో కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ కురుమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

నాగర్ కర్నూల్,నవంబర్ 28(ప్రజా జ్యోతి): బిజినపల్లి మండల పరిధి లోని నంది వడ్డేమాన్ గ్రామంలో ఆటో డ్రైవర్ వేముల కురుమయ్య గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా శెట్టి రాజేశ్, విష్ణువర్ధన్ రెడ్డి కురుమయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో కూడా కురుమయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.



# హై ఎంబాసింగ్ పై బ్రాస్ క్లస్టర్ శిక్షణా కార్యక్రమం

– ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ సిటీ, నవంబర్ 28(ప్రజాజ్యోతి):** నగరంలోని శంభునిపేట ఖమ్మం రోడ్ లో నాబార్డ్ మరియు మారి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా బ్రాస్ కార్మికులకు హై ఎంబాసింగ్ పై బ్రాస్ క్లస్టర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాయి. నాబార్డు డీడీఎం రవి అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై హై ఎంబాసింగ్ బ్రాస్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏకీకృత బ్రాస్ వర్కర్స్ సొసైటీ కింద స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని మహిళలు, పురుషులను ప్రోత్సహించారు. హస్తకళలో రాణించడానికి శిక్షణను ఉపయోగించుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు. ప్రత్యేకించి కాకతీయ చరిత్ర స్ఫూర్తితో ప్రత్యేకమైన విగ్రహాలను రూపొందించడం ద్వారా ఈ విగ్రహాలు, ప్రత్యేకమైన టచ్‌తో రూపొందించబడితే, దేశ వ్యాప్తంగా ప్రత్యేకంగా నిలుస్తాయి అని అన్నారు. బ్రాస్ క్లస్టర్ సొసైటీని ఏర్పాటు చేయడం ద్వారా, మేము ఫోర్ట్ వరంగల్‌లో మీ ఉత్పత్తుల కోసం ప్రత్యేక విక్రయ కౌంటర్‌ను ఏర్పాటు చేసి, మీ మార్కెట్ అవకాశాలను మెరుగుపరుస్తాము. ప్రతి మహిళ తన నైపుణ్యాలను ప్రదర్శించాలి మరియు ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని డాక్టర్ శారద అన్నారు. క్లస్టర్‌లోని స్వయం సహాయక సంఘాలకు ఉమ్మడి సౌకర్యాల కేంద్రాన్ని అందించడానికి మెప్మా ఆర్థిక సహాయం యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్, మహిళలు మరియు పురుషులు ఇద్దరికీ, ముఖ్యంగా హస్తకళ నైపుణ్యాలను పెంపొందించడంలో మరియు జీవనోపాధిని మెరుగుపరచడంలో నాబార్డ్ యొక్క నిబద్ధతను హైలైట్ చేశారు. తమ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తోడ్పాటునందించేందుకు వరంగల్‌లో రూరల్ మార్ట్ ఏర్పాటుకు నాబార్డ్ సహకరించేందుకు సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. శిక్షణ ద్వారా వినూత్న ఉత్పత్తులను తయారు చేయడం కోసం టి-హబ్‌తో సహకరించాలని కూడా ఆయన తెలియజేశారు. ఒఎన్‌డిసి మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మార్కెట్‌కు తమను తాము అప్‌గ్రేడ్ చేసుకోవాలని ఆయన సభ్యులకు సూచించారు. ఈ ఇత్తడి హస్తకళ పని ప్రత్యేకమైనది, ఈ హై ఎంబాసింగ్ శిక్షణ కార్యక్రమం ద్వారా బ్రాస్ కమ్యూనిటీ యొక్క నైపుణ్యాలను సంరక్షించడానికి మరియు మెరుగుపరచడానికి కృషి చేయాలి అని ఉదయభాస్కర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నాబార్డు డీడీఎం రవి, బ్రాస్ కమ్యూనిటీ నాయకులు మట్టెవాడ ప్రణయ్ కుమార్, మట్టెవాడ శ్యాంరావు, మారీ కోఆర్డినేటర్ రాగికృష్ణమూర్తి పాల్గొన్నారు.



## బహుజన మేధావి,అణ గారిన వర్గాలకు ప్రజలకు విద్యానందించిన మేధావి

* రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు.

**రాయపర్తి, నవంబర్ 28, ప్రజాజ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు ఆకుల సురేందర్రావు విచ్చేసి మాట్లాడుతూ బహుజన మేధావి అంటరానితనం , కుల వ్యవస్థ నిర్మూలన ,అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి చాలా గొప్పదని కొనియాడారు. అలాగే బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎనగందుల శ్రవణ్ కుమార్ , మాజీ ఎం.పి.టి.సి అయిత రామచందర్ విచ్చేసి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకాలు ఎన్నో చేశారని అనగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో ఎంతో కృషి చేశారు స్రీలు విద్యలోనే కాకుండా రాజకీయాల్లో కూడా ముందుండాలని వారు కొనియాడారు భారతదేశంలో స్త్రీల విద్య విషయాలలో ఎన్నో పాఠశాలలు కట్టించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్పి జిల్లా కార్యదర్శి ఐతరాజు మాదిగ ఎం .ఎస్. పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ ఎం. ఎస్ .పి మండల కార్యదర్శి కే మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్ మాది పిరని రాజు మాదిగ అయితే రవి తాటికాయల మహేష్ ప్రశాంత్ చందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన పై విద్యార్థుల ర్యాలీ




**రాయపర్తి నవంబర్ 28 ప్రజాజ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం సుమారు 300 మంది విద్యార్థులు పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు రండి మనమందరం కలిసి గ్రామాలను బాల్య వివాహ అలరహిత గ్రామాలుగా తీర్చిదిద్దు దాం అని నినాదంతో షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించరు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహ రహిత గ్రామాలుగా మార్చుదాం అనే ప్రతిజ్ఞను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేసారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల ఉద్దేశించి హెచ్. ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామాలను బాల్యవివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధించినట్లవు ఉందని అన్నారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహాలు చేస్తే వారిలో శారీరక ఎదుగుదల లేక సమస్యలు ఎదుర్కొంటారని ఆయన అన్న రు. అనంతరం పాఠశాలలో బాల్యవివాహాలు నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రభాకర్ ,రాజేష్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనగాం జిల్లా ఫుడ్ సేఫ్టీ కమిటీ ఆకస్మిక తనిఖీ



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, నవంబర్ 28 ( ప్రజాజ్యోతి ) :** జనగాం జిల్లా పరిపాలన అధికారి ఆదేశాలనుసారం గురువారం జిల్లా ఫుడ్ కమిటీ మెంబర్స్ జనగామ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మరియు కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ నరసింహ రావ్ లు స్టేషన్ ఘనపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు అందించే భోజన సదుపాయాల పై అలాగే వంటనిర్వాహణ వసతులపై అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వంట నిర్వహణ కార్మికులతో, భోజన ఇంచార్జీ ఉపాధ్యాయులతో, అలాగే ప్రధానోపాధ్యాయులతో విడి విడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల ల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని, రాష్ట్రంలో కొన్ని కొన్ని ప్రాంతాలలో ఫుడ్ పాయిజన్ లు జరిగి విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అలాంటివి ఈ జిల్లా పరిధిలో జరగకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయిలో ప్రధానోపాధ్యయులపై వంట నిర్వహణ కార్మికులపై ప్రదానంగా ఉంటుందని పేర్కొన్నారు . విద్యార్థిని విద్యార్థులకు అందించే భోజనం పై జనగాం జిల్లా పరిపాలన అధికారి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, అందుకోసం జిల్లా స్థాయిలో ఫుడ్ సేఫ్టీ కమిటీ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున ఈ జిల్లాలో ఎలాంటి ఫుడ్ పాయిజన్ సంఘటనలు అలాగే ఇతరత్రా ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృతమూర్తి, ఉపాధ్యాయులు రవీందర్, రాజు, కవిత, ఎం ఆర్ సి సిబ్బంది గిరి, లవన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



- బాల్య వివాహాలను అరికట్టడానికి విద్యార్థులు సహకరించాలి
- విద్యార్థులు సైబర్ నేరాలపై తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలి
- సర్వయ్య.మహబూబాబాద్ రూరల్ సిఐ

**ఇనుగుర్తి నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య మాట్లాడుతూ సైన్స్ పరిజ్ఞానంలో ఉన్న ఈ కాలంలో కొంతమంది ప్రజలు మూడనమ్మకాలను గుడ్డిగా నమ్ముతున్నారని విద్యార్థులు అలాంటి వారిలో చైతన్యాన్ని తీసుకువచ్చి అవగాహన కల్పించాలని అన్నారు.బాల్య వివాహాలను అరికట్టడానికి విద్యార్థులు సహకరించాలని,మైనర్ వివాహాలను ప్రోత్సహించొద్దని 18 సంవత్సరాలు నిండిన తర్వాతే అమ్మాయి వివాహాలు చేసుకోవాలన్నారు.బ్యాంకు లావాదేవీలకు సంబంధించి గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలను,ఓటిపిలను చెప్పకూడదని, అవాంఛిత సందేహాల లింకులను తెరవకూడదని అన్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు వంటి చెడు సావాసాలకు అలవాటు కావద్దని,మంచి విద్యను అభ్యసించి ప్రభుత్వ కొలువులను సాధించాలని,ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నందుకు గర్వపడాలన్నారు.విద్యార్థులు విధిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి చెడు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఒక్క విద్యార్థిని తమ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహనను కల్పించాలని,ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని,సైబర్ నేరాల ఫిర్యాదుల కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలన్నారు. అనంతరం కోల్ కత్తాలో నిర్వహించిన జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొన్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రవళికను ఉపాధ్యాయుల బృందం మరియు సిఐ సర్వయ్య,ఎస్సై మురళీధర్ రాజ్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం,పోలీస్ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

* మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి
* జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**మరిపెడ,నవంబర్28 (ప్రజాజ్యోతి)** ఉచిత వైద్య శిబిరాలు పేదల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయనివైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు.గురువారం మరిపెడ మండలంలోని బురహన్ పురం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.నేడు మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.
ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ,షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీచేశారు.కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శిసుమలత,సూపర్వైజర్ లక్ష్మీ కుమారి, హెచ్ఈఓ కృష్ణ, ఏఎన్ఎం లలిత, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, ఆశ కార్యకర్త వెంకటరమణ, సంస్థ సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర డోనికెన ఉపేంద్ర, గ్రూప్ లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకులో ఆధార్ సెంటర్ ఏర్పాటు



**మరిపెడనవంబర్28 (ప్రజాజ్యోతి)** యూనియన్ బ్యాంక్ మరిపెడ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, ఆధార్ సేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ బ్యాంకు మేనేజర్ అలెగ్జాండర్ తెలిపారు. గురువారం యూనియన్ బ్యాంక్ లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను ఆయన పరిశీలించి మాట్లాడారు.కొత్త ఆధార్ కార్డు కోసం నమోదు చేయడానికి ఇప్పటికే ఉన్న ఆధార్ డేటాను అప్డేట్ చేయడానికి ప్రజలను సులభతరం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.యూనియన్ బ్యాంక్ ఆధార్ కేంద్రాలు పౌరులు కొత్త ఆధార్ కోసం నమోదు చేసుకోవడంలో సహాయపడతాయన్నారు. ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, చిరునామా,పుట్టిన తేదీ,ఇంటిపేరు మార్పు,ఫొటో, వేలి వంటి బయోమెట్రిక్ నవీకరణ వంటి ప్రస్తుత ఆధార్ డేటాను నవీకరించడం వంటి సేవలను కూడా అందిస్తాయన్నారు. ఐదు మరియు పదిహేను సంవత్సరాల మధ్య పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్లను అప్డేట్ చేయనున్నట్లు తెలిపారు.వివరాలకు సెల్ నెంబర్ 77807 37122 సంప్రదించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధార్ ఆపరేటర్ స్రవంతి, బ్యాంకు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్కూళ్లలో మధ్యాన భోజనం తనిఖీ చేసిన ఎమ్మార్వో విజయసాగర్

**వర్ధన్నపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):** కలెక్టర్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట తహశీల్దార్ వర్ధన్నపేట మున్సిపాలిటీలో గుబ్బెడి తండా, భవానికుంట తండా, ఇల్లంద కస్తూర్బా గాంధీ స్కూల్లను , అంగన్వాడి సెంటర్ లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఆహారాన్ని అందిస్తున్నారు అని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బియ్యం ,కోడిగుడ్లు, పప్పులు ,నూనె వంట సామాగ్రిలను తనిఖీ చేశారు. తనిఖీ చేసిన తర్వాత విద్యార్థులకు మంచి భోజనం అందించాలని స్కూల్స్ అంగన్వాడి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ సాగర్ తో పాటు ఆర్ఐ అసీఫ్ ,సీనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

* కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు యాదవ్



**మరిపెడ, నవంబర్28(ప్రజాజ్యోతి)** మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ఆదేశాలనుసారంగా గురువారం బురహాన్ పురం గ్రామంలో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు యాదవ్ చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారు మలికంటి ఎల్లమ్మ కు 28000 రూపాయల చెక్కు పంపిణీ చేయటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు భీమా,పంటల భీమా పథకాలకు రైతన్నలు అందుకుంటున్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



## జ్యోతిబాపూలేకు ఘన నివాళి

**మరిపెడ,నవంబర్28(ప్రజాజ్యోతి)** మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిబాపూలే సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ బహుజన వర్గాల కోసం వారు చేసిన పోరాట పటిమను స్మరించుకుంటూ అనునిత్యం బహుజనుల కోసం బహుజనుల బాగు కోసం కృషి చేసిన వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి మరిపెడ అధ్యక్షుడు అల్వాల ఉమేష్ చందర్,తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర సభ్యుడు ముక్కంటి సాయి చరణ్ పటేల్,కార్యదర్శి నలబోతు ముస్తఫా,టౌన్ యూత్ ప్రెసిడెంట్ వేమునూరి శ్రవణ్,గుగ్గిళ్ళ ప్రభాకర్, గాడిపల్లి వెంకన్న,నితీష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు...

## మహాసభను విజయవంతం చెయ్యాలి

* ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ



**మరిపెడ,నవంబర్28(ప్రజాజ్యోతి)డిసెంబర్21న** హైదరాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయుటకు గురువారం మరిపెడ మండలం,గిరిపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ తెలియజేశారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ సమాజం మాదిగ కుల పెద్దలు వర్గీకరణ న్యాయమైన పోరాటంలో మా వంతుగా మేము ఉద్యమానికి అండదండలుగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ సమావేశంలో కుల పెద్దలు బాషిపంగు బిక్షం,మాదారపు రాములు,ఎమ్మార్పీఎస్ మరిపెడ మండల మాజీ అధ్యక్షులు పట్ల మల్లయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మాదారపు పరుషరాములు, ఉపాధ్యక్షులు పట్ల మహేందర్ డీలర్ రాములు,వెంకన్న,వీరన్న,ఎల్లయ్య, రాములు, యాకుబ్, పర్శరాములు, కృష్ణ,పట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు

**మరిపెడ,నవంబర్28 (ప్రజాజ్యోతి)**మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా ఉల్లెందుల లింగయ్య మరణించారు వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకన్న,నవిల సావిత్రమ్మ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ లింగయ్య భార్య సుక్కమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారితో పాటుగా కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకన్న,కోల మల్లయ్య,ఉల్లోజు జానయ్య,బొడ్డు వీరన్న,ఉల్లేందుల ప్రభాకర్,బంటు వెంకన్న,నవిలా గోపయ్య,పాల్వాయి వెంకన్న,బంటు ఎల్లయ్య,బొడ్డు ఉపేందర్,కంచనపల్లి ఉప్పలయ్య, గుండా రామన్న,నక్క రాము, ఉల్లెందుల బిక్షం, ఉల్లెందుల రామన్న, చింతోజు ధనమ్మ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం

మునగాల నవంబర్ 28 (ప్రజా జ్యోతి):
మునగాల గ్రామ శివారులోని శ్రీ హరిహర సుత అయ్యప్ప దేవాలయంలో దాతల సహకారంతో 110 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు



ఆలయ అధ్యక్షులు తడకమళ్ళ శ్రీనివాస్ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వల్లోజు సీతయ్య జ్ఞాపకార్థం కుమారుడు శ్రీను- నాగమణి దంపతులు, మేడేపల్లి సతీష్-విజయ దంపతులు, జూలకంటి శ్రీనివాస్- లక్ష్మీ దంపతులు అన్నదానానికి సహకరించారని ఆయన అన్నారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ సహకరించి ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులను కోరారు.

## ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి

సిపిఎం మండల కార్యదర్శి, బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, నవంబర్ 28, ప్రజా జ్యోతి:
ఈ నెల 29న సూర్యపేటలో జరిగే సిపిఎం బహిరంగ సభను జయప్రదం



చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.గురువారం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో పార్టీ కార్యకర్తలతో కలిసి జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పోస్ట్ ఆఫీసుల్లో ఉపాధి హామీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ కూలి రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి కూలీకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. సభకు ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో వేముల రాములు,నాగమణి చేపల వీరయ్య చేపల రాములు ఎస్కే జైలాన్,ఎస్కే కాజా మియా,చిలక పిల్లి ఎంకన్న,సిక్కుల మాదారు,తదితరులు పాల్గొన్నారు.

## సన్నిధానంలో అన్నదానం

కోదాడ టౌన్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):
హుజుర్ నగర్ రోడ్డు బైపాస్ పక్కన గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం నందు



18వ రోజు 500స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది ఈరోజు స్వాములకు అన్నదాతలుగా యల్. ఐ. సి డోవలప్మెంట్ ఆఫీసర్ మామిడి బాలకృష్ణ, మాధవి దంపతులు, మరియు పప్పుల వీరబాబు రేణుక కుమారుడు సాయి విశాల్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై బెదిరింపులకు దిగితే ఉద్యమిస్తాం

**ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు**

**జర్నలిస్టులపై బెదిరింపులకు దిగిన డీఈఓపై చర్యలు తీసుకోవాలి**



కోదాడ టౌన్ ,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):
పత్రిక స్వేచ్ఛను హరించేలా అధికారులు ప్రవర్తిస్తున్నారని, ప్రజలకు జవాబు దారి తనంగా ఉండాల్సిన అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్న జర్నలిస్టులపై మాటల దాడికి దిగడం సమంజసం కాదని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారిని కె. అశోక్ కుమారును సస్పెండ్ చేయాలని గురువారం ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల,పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ దురుసుగా పవర్తిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. ప్రభుత్వ విద్యను భ్రష్టు పట్టిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయులను గాలికి వదిలేసి, తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ, అవినీతి అక్రమాలకు విక్రమార్కుల్లా చేస్తున్నటువంటి విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ , విజ్ఞప్తి చేస్తున్నాం. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా విలేకరులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే జర్నలిస్టులంతా ఉద్యమం చేస్తామంటూ హెచ్చరించారు.

## గుర్తింపు కార్డులు పంపిణీ

నడిగూడెం, నవంబర్28. ప్రజా జ్యోతి :
మండలంలోని రామాపురంలో గ్రామీణ హమాలీ వర్కర్స్ గుర్తింపు కార్డులను సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,ఏనుగుల వీరాంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి ,హమాలీ మేస్త్రీలు శ్రీనివాస్, గోపి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# మీ సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి

**జర్నలిస్టుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంత్రికి సన్మానం**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
జర్నలిస్టుల సమస్యలన్నీ తన దృష్టిలో ఉన్నాయని, ఖచ్చితంగా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నల్గొండ క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్, నల్గొండ నూతన కార్యవర్గ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో మొదటి నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ తరఫున విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల పై ఒక పాలసీని తయారు చేస్తున్నామని, దానికి అనుకూలంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ వర్గానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జూలకంటి అశోక్ రెడ్డి, నేతి ఉపేందర్, ఎం. రాంప్రసాద్, ఉయ్యాల లింగయ్య, రవీందర్ రెడ్డి, ఎండి సయ్యద్, అశ్వాక్ అహ్మద్, రామకృష్ణ, బజరంగ్ ప్రసాద్, సోమ చంద్రశేఖర్, సత్యం, దశరథ, విజయ్ కుమార్, గుడిపాటి శ్రీనివాస్, అశోక్, మాధురి యాదగిరి, మీసాల శ్రీను, లింగయ్య, వెంకన్న, బాలరాజు, కృష్ణ, శ్రీను, భాస్కర్,



రవి, మట్టయ్య, కంది శ్రీను, కోటగిరి రామకృష్ణ, చిక్కుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా 21వ మహాసభను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణ

నాంపల్లి,నవంబర్,28(ప్రజా జ్యోతి): సీపీఎం నల్గొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే ప్రజా ప్రదర్శనితో పాటు గొప్ప బహిరంగ సభకు ప్రజలు శ్రామికులు మహిళలు



పెద్ద ఎత్తున తరలిరావాలని సీపీఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. సీపీఎం దేశంలో అనేక పోరాటాలు నిర్వహిస్తుందని కార్మికులు రైతాంగం మహిళలు యువకులు యువతులపై జరుగుతున్న అనేక దాడులకు ఉద్యమిస్తుందన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు కనీస వేతనం మహిళల పట్ల జరుగుతున్న హత్యలు అత్యాచారాలకు నిరసనగా పోరాటాలు చేసిందన్నారు. పోరాటాల గడ్డ మిర్యాలగూడెం డిసెంబర్ 2న ఎరుపెక్కనున్నదని ఆయన అన్నారు. ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధం చేస్తుందన్నారు .గత బీజేపి ప్రభుత్వం లాగా కాకుండా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు చేసిన మిగిలిన వాగ్దానాలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పోరాటాలు చేస్తున్నదని అన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర రాక చేసిన అప్పులు తీరక రైతాంగం ఆత్మహత్యలకు నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. 2 లక్షల రుణమాఫీ అరులైన వారందరికీ అమలు చేయాలని రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, భీమా సౌకర్యం, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు మహిళలకు రూ. 25వేలు చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల కార్పొరేషన్లు నిధులు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సైదులు, వెంకటేష్, మల్లయ్య, సరిత, వెంకటమ్మ, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి - బిసి నేత బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ, నవంబర్ 28,( ప్రజాజ్యోతి ):
సామాజిక సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల బాంధవుడు మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆయన 134 వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల విద్య కోసం,అక్షరమే ఆయుధంగా చేసుకునికృషి చేసిన పూలే తన భార్య ను ఒక ఉపాధ్యాయురాలు గా తీర్చిదిద్ది అనేక పాఠశాలలు నెలకొల్పి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడన్నారు. మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు అని అయన త్యాగాన్ని కొనియాడారు.పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, సామాజిక న్యాయం దిశగా అన్ని పార్టీలు కూడా ఆలోచించాలన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే మహాత్మ జ్యోతిబాపూలే కి అసలైన నివాళి అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో, బీసీ యువజన నాయకులు దోనేటి శేఖర్ ముదిరాజ్, అఖిల్, అక్షయ్,ఆదిత్య, మహేష్, సురేష్, శ్రీకాంత్, సింహాద్రి, రాము, వంశీ, మురళి, శ్రవణ్, శివ, దిలీప్, లక్ష్మణ్, రవి, నందు తదితరులు పాల్గొన్నారు. పూలే విగ్రహానికి నివాళులు :- మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక ఆధ్వర్యంలో పట్టణంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన



ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ కన్వీనర్ దాసరాజు జయరాజు, వెంకన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో విద్యాభ్యాసం చేయాలి - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**- దామచర్ల గిరిజన బాలికల గురుకులంలో ఆకస్మిక తనిఖీ**

**- వంటగది అపరిశుభ్రంపై ఆగ్రహం**

దామరచర్ల, నవంబర్ 28,( ప్రజాజ్యోతి ): విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా,ఉన్నత లక్ష్యంతో ఇష్టంగా చదవాలని జిల్లా కలెక్టర్



ఇలా త్రిపాఠి అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ అప్ గ్రేడ్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనశాల,స్టోర్ రూమ్ లను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట చేయు ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. తరగతి గదులలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి సమాధానాలు రాబట్టారు. గురుకులంలోని సమస్యలపై ఆరా తీశారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. చదువుతోనే మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తారని, చదువును ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. బాలికలు విద్యలో ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మంచి జీవితాన్ని పొందాలని కోరారు. శీతాకాలంలో చలి ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకొని వేడి వేడి ఆహారం స్వీకరించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని వ్యర్థాలన్నీ ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు.వారి వెంట తహసిల్దార్ జవహర్లాల్, ఆర్ సి ఓ లక్ష్మయ్య, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రిన్సిపాల్ కవిత తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ నరేందర్ కి ఆర్థిక సహాయం అందజేసిన టి జేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

అడ్డగూడూర్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి)
వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి గారు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు విషయం తెలుసుకొని గురువారం



రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ రూ. 5000/- ఆర్థిక సహాయం వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టి జె యు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, రవ్వ శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్ , విజయ్ అడ్డగూడూర్ టీ జే యు మండల అధ్యక్షులు చింత సుధాకర్ ఉపాధ్యక్షులు కటుకూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

–బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్



నాంపల్లి,నవంబర్,28(ప్రజా జ్యోతి):
రాష్టంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచుస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించండం లేదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ వాంఖిడి ఘటనలో విద్యార్థిని మృతి చెందిన కూడ ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అస్పత్రి పాలయ్యారని అన్నారు. ఫుడ్ పాయిజన్ వలన అస్వస్థతకు గురై అస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వారికీ మెరుగైన వైద్యం అందిచాలని డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖపై విచారణ జరిపి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.అదే విధంగా పెండింగ్ లో వున్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లని వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని హేచ్చరించారు.

## దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలి

**–జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి, మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి**

నార్కట్ పల్లి నవంబర్ 28( ప్రజా జ్యోతి):
నల్లగొండలో చేపట్టే దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి,



నార్కట్ పల్లి మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు, గురువారం నాడు నార్కట్ పల్లి వివేరా హెూటల్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు, రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు తన ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి ఆయన చేపట్టిన దీక్షకు దిగివచ్చిన కేంద్రం తెలంగాణపై ప్రకటన చేసింది కాబట్టి దానిని గుర్తు చేసుకుంటూ 29వ తేదీనీ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు, పట్టు వదలని విక్రమార్కుడిలా కేసీఆర్ గారు యావత్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమస్ఫూర్తిని ప్రతీ తెలంగాణ పౌరుడిలో నింపాల్సిన భాద్యత మనందరిపై ఉన్నదని వారు అన్నారు, ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త భాద్యతగా రేపు నల్లగొండలో చేపట్టబోయే దీక్షా దివాస్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కొత్త నరసింహ, మాల్గ బాలకృష్ణ, మహేశ్వరం సతీష్, మాజీ ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, సీనియర్ నాయకులు మేక వెంకట్ రెడ్డి, ఎడమ శేఖర్ రెడ్డి, బోడ శ్రీను, నర్సింహ చారి, పంజాల రామలింగం, యువజన నాయకులు మల్లికార్జున్, సతీష్, వడ్డేపల్లి నాగరాజు, జానీ, మనీశ్ తదితర బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# నాసిరకం విత్తనాలు అమ్మితే దుకాణాలపై కఠిన చర్యలు

- **జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్**
- **మిర్యాలగూడలో పలు దుకాణాల తనిఖీ**
- **సాగు మెలుకులపై క్షేత్రస్థాయిలో అవగాహన**

మిర్యాలగూడ నవంబర్ 28,( ప్రజాజ్యోతి ):
రైతులకు నకిలీ విత్తనాలు అంటగడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ దుకాణదారులను హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు.రైతులకు విత్తనాలు కొన్న రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా రసీదులు అడిగి తీసుకోవాలని కోరారు.సరిపడా విత్తనాలు మండలంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అనంతరం మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నారుమడి యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఇటీవల కాలంలో చలి తీవ్రత అధికంగా ఉండటం వలననారుమడులలో పోషక లోపాలు



కనిపించి అగ్గి తెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని కాబట్టి రైతు సోదరులు రాత్రిపూట నీరు తీసివేసి పగులు పూట నీరు పెట్టుకోవాలని సూచించారు. నారుమడి యాజమాన్యంలో మొదటి దశగా చిలేటెడ్ జింకు12 శాతం ఈ డి టి ఏ , 10 గ్రాముల ఐసోప్రో తయోలిన్ 50 మాల్ మందును మరియు క్లోరో 50 ఈసీ 10 గ్రాములు ఎకరా నారుమడికి పిచికారి చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు ఎకరం నారుమడికి ఒక కేజీ కార్బో ఫిరాన్ గుళికలు నారు పీకే వారం రోజుల ముందు వేసుకోవాలన్నారు. దీనివలన ఎలాంటి ఇబ్బంది లేకుండా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ దేవ సింగ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఏఈఓ గోపి,ఊట్లపల్లి గ్రామ రైతులు చందర్ రావు,రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు డీ.. ఒకరికి గాయాలు



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 28(ప్రజాజ్యోతి ): వర్ని మండలం జలాల్పూర్ శివారులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటన గురువారం చోటు చేసుకుంది. ప్రమాదంలో పులి క్యాంపునకు చెందిన పేలాల్ (26)కు తీవ్ర గాయాలై కాలు విరిగింది. స్థానికులు బస్సు డ్రైవర్ పై చర్య తీసుకోవాలని ఆందోళన నిర్వహించారు. క్షతగాత్రుడిని 108 లో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఏస్ | 8712686112 |
| ఎమ్టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి తావిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, నవంబర్ 28 : కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట టాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. టాబ్ ఎంట్రీలలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించినప్పటికీ, ట్రక్ షీట్లను తెప్పించుకోవడంలో, టాబ్ ఎంట్రీలు చేయడంలో జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో వారి ఖాతాలలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. బిల్లుల కోసం రైతులు నిరీక్షించే పరిస్థితి ఉత్పన్నం కాకుండా సత్వరమే ఆన్లైన్లో వివరాలను నమోదు చేసేలా పర్యవేక్షణ చేయాలని స్థానిక తహశీల్దార్ కు బాధ్యతలు పురమాయించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల వివరాలను ఆరా తీసిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం బస్తాలు తరలించిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, వారు నష్టపోకుండా సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలించిన రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికా రులు ఉన్నారు.

## రాంపూర్‌లో జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, నవంబర్ 28 : డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, వాటిపై తప్పనిసరిగా మూతలు బిగించాలని, ఏ దశలోనూ ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తతో వ్యవహరించాలని హితవు పలికారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు. భోజనం వండిన తరువాత కూడా విద్యార్థులకు వడ్డించడానికి ముందు రుచి చూడాలని నిర్వాహకులను ఆదేశించారు.

నాసిరకమైన బియ్యం, నూనె, ఇతర సరుకులు సర ఫరా జరిగితే వెంటనే తహశీల్దార్ దృష్టికి తేవాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## మహిళా సంఘాల సభ్యులు వ్యాపార రంగంలో రాణించాలి

### -అడిషనల్ డీఆర్డీవో మురళీకృష్ణ



నాగిరెడ్డిపేట్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుంటూ వివిధ రకాల వ్యాపారాలతో ఆర్థికంగా బలపడాలని అడిషనల్ డీఆర్డీవో మురళీకృష్ణ అన్నారు.గురువారం నాగిరెడ్డిపెట్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామ సంఘాల అసిస్టెంట్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాల ద్వారా జీవనోపాదులను మెరుగుపరచుకొని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా వారిని చైతన్య పరచాలని సిబ్బందికి సూచించారు. బ్యాంక్ లోను ద్వారా తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం సంఘ సభ్యులకు లోన్ బీమా మరియు ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.స్త్రీ నిధి రుణాలను రికవరీ చేసి మొండి బకాయిలను తగ్గించాలని రుణాల రికవరీలో వెనుకబడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఎపియం జగదీష్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో బ్యాంక్ లింకేజ్ డీపీయం రవీందర్ రావు, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్, ఏపీయం జగదీష్ కుమార్, సీసీలు, అకౌంటెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చివేత



నాగిరెడ్డిపెట్నవంబర్28(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపెట్ మండలం తాండూర్ వెళ్లే రోడ్డు పై ఏర్పడిన గుంతలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొరం వేసి పూడ్చివేశారు. బోధన్ హైదరాబాద్ రోడ్డు నుండి తాండూర్ వెళ్లే ఈ రోడ్డు పై సుమారు 2 కిలోమీటర్ల దూరం వరకు చాలా చోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.చాలా రోజుల నుండి గుంతలు పూడ్చి వేయలని అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదు. అయితే ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీదరగౌడ్ ఆధ్వర్యంలో గురువారం గుంతలను పూడ్చివేశారు.నేడు తాండూర్ లో శ్రీ త్రిలింగ రామేశ్వర దేవాలయంలో మహా రుద్ర హోమం నిర్వహించనున్న నేపథ్యంలో రోడ్డుపై గుంతలు ఉన్నందున భక్తులకు, ప్రజలకు రోడ్డు ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టిప్పర్ల ద్వారా మొరంపొసి గుంతలను పూడ్చివేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తాండూర్,గ్రామా అద్యక్షులు ముత్యోల చింటూ, ఉపాధ్యక్షులు ఎండి సోఫీ, అక్కంపల్లి అధ్యక్షులు ఎండి హైమద్, సీనియర్ నాయకులు కర్రోల మధు గుడ్డీ వెంకనీ ప్రభాకర్,సంజీవులు బోరంచ సాయిలు, మునిగపల్లి సంగయ్య, ఎండి మసూద్, ఎండి గౌస్ పాషా,ఎండి రాష్, భూమ రవి గౌడ్ గంపల వెంకన్న, బండ బాబు,పేరుపల్లి విఠల్,దివిటి చిన్న కిష్టయ్య, బొల్లారం బాలరాజు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంగలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో గ్రామపంచాయతీ, మండల, మున్సిపాలిటీ మరియు జిల్లా స్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ -2024 నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సి.ఎం.కప్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు , 2028 లో జరగనున్న ఒలింపిక్ క్రీడలలో మరిన్ని పతకాలు సాధించేందుకు వారిని గుర్తించి ప్రోత్సహించడానికి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ నేతృత్వంలో చైర్మన్‌గా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా ఎస్పీ, కో చైర్మన్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవోతో పాటు డీఈవో, డీపీవో, జీఎం పరిశ్రమలు, జిల్లా యువజన, క్రీడల సంక్షేమ అధికారి, ఒలింపిక్ సంఘం, పాఠశాల క్రీడల ఫెడరేషన్, ఇతర క్రీడా సంఘం అధ్యక్ష/కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు.గ్రామపంచాయతీ స్థాయి డిసెంబరు 7 నుండి 8 వరకు గ్రామపంచాయతీ స్థాయి ఆటలు, డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల, మునిసిపల్ స్థాయి, 2024 డిసెంబర్ 16 నుండి 21 వరకు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయికి కామారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించే ఉత్తమ జట్టును ఎంపిక చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఎంపికలు 27 డిసెంబర్ 2024 నుండి 2 జనవరి 2025 వరకు జరుగుతాయనీ తెలిపారు.జిల్లాలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ విభాగాలలో బాలురు, బాలికలకు క్రీడలు నిర్వహించుటకు సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథ్, వివిధ శాఖల అధికారులు, వివిధ ఫెడరేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర పరిధిలో వృద్ధాశ్రమం ఏర్పాటు



రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామం లో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాన్ని గురువారం ప్రారంభించారు.దాతలు కామారెడ్డి పట్టణానికి చెందిన చిట్టీమెళ్లి పద్మ జగదీశ్వర్ , పోసానిపేటకు చెందిన తంకరి కమల రాజయ్య, కుటుంబ సభ్యుల సహకారం తో దాదాపు రూ 25 లక్షలతో నిర్మించామని తెలిపారు. దాతలకు శాలువాతో సన్మానించి, స్వామివారి జ్ఞాపిక తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డి, ఆలయ ప్రధాన పూజారి ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, అవినాష్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కేసిఆర్ సినిమా వీక్షించిన మాజీ ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట్,నవంబర్ 28(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్లో కేసిఆర్ సినిమాను గురువారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమాలో తెలంగాణ యాస, భాషను చక్కగా తెరకెక్కించారని, ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్రం సినిమాలకు చక్కటి వేదిక అయిందన్నారు.గత పది సంవత్సరాలలో కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మరియు రాష్ట్ర అభివృద్ధి గురించి సినిమాలో వివరించారన్నారు. అనంతరం బొల్లారం గ్రామానికి చెందిన గుండ్ల రాజయ్య ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందడంతో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు 2 లక్షల భీమా చెక్కును అందజేశారు.అలాగే బొల్లారం గ్రామానికి చెందిన మంద నాగభూషణం కుమారుడు వెంకట్ ఇటీవలే పిడుగుపాటుకు గురై మరణించడంతో బాధిత కుటుంబానికి పరామర్శించి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,మాజీ ఎంపీటీసీ మోతె శ్రీనివాస్, పార్టీ నాయకులు మంగలి యాదగిరి, నరేష్, ఫరీద్, వంశీ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అర్చరికి ఎంపికైన క్రీడాకారులు

* జాల్లా అర్చరీ అధ్యక్షులు, మాజీ జెడ్ పిటిసి తీగల తిర్మల్ గౌడ్



కామారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (ప్రజాజ్యోతి): ఉమ్మడి జిల్లా నుండి రాష్ట్ర అర్చరికి 21 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా అర్చరి అధ్యక్షులు మాజీ జెడపిటిసి తీర్మల్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1 న కొల్లూర్లో జరిగే అర్చరి రాష్ట్ర పోటీలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల నుండి 21 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మోహన్ రెడ్డి, కోచ్ ప్రతాప్ దాస్, ట్రస్ట్ మేనేజర్ బాబ్జి, పున్న లక్ష్మణ్, భూపాల్ రెడ్డి, బుర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



బిక్కనూర్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి) బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన జంగం కాశీనాథ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి ఎస్సార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సాయం గురువారం అందజేశారు. పెద్ద మల్లారెడ్డి సొసైటీ చైర్మన్ రాజా గౌడ్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందజేసి ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి గౌడ్, సుదర్శన్ గౌడ్, సామి గౌడ్, రవి, సురేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మెజీషియన్ సంతోష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలానికి చెందిన ఓసానిపేట గ్రామ నివాసి సుద్దాలబాలనర్సు చికిత్స నిమిత్తం హైదరాబాదులోనీ కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో గ్రామపంచాయతీ సిబ్బంది సుద్దాల బాల నర్సు ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు గ్రామ విడిసి తరపున 20 వేల రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు గాండ్ల ప్రవీణ్,భాస్కర్ రెడ్డి, సాయిలు, బాలయ్య, పాల్గొన్నారు.

# సర్వ జాతులకి రాజ్యాంగమే ముఖచిత్రము

* డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశంలోనే గొప్పది
* తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**రాయపోల్ నవంబర్ 28 ప్రజాజ్యోతి:** గజ్వేల్ నడిబొడ్డున ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవాల లో భాగంగా మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గజ్వేల్ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పులమాల వేయడము జరిగింది అదేవిధంగా భారత రాజ్యాంగ పిటికను మిద ప్రమాణము చేయడము జరిగింది తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు. మాట్లాడుతూ ప్రపంచము మొత్తమానికి భారతదేశము ఒక దిక్సూచి లాగా మారుతుంది అంటే దానికి ప్రధానకారణం బాబాసాహెబ్ వ్రాసిన భారత రాజ్యాంగమే అని సర్వజాతుల సమస్యలకు-భారత రాజ్యాంగం ముఖచిత్రమని అన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుల బాటలో నడవాలని వారి అచారనే ముఖ్యము అని బాలబాలికల తప్పని సరిగా చదువుకోవాలి తద్వారా వారి కుటుంబానికి కాకుండా దేశానికి మెలి చేసినవల్లము అవుతాము అని వారు మాట్లాడటమే జరిగింది ఇట్టి కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర దళిత బహుజన శక్తి అధ్యక్షులు దేవి రవీందర్ గారు, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజామౌళి గారు వాయిస్ చైర్మన్ జక్కి ఉద్దిన్ గారు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ గారు, గజ్వేల్ మాజీ జడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్యగారు , పంగా మల్లేశం గారు, అంబేద్కర్ సంఘం నాయకులు పొట్ట యాదగిరి గారు, అంబేద్కర్. సంఘము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిప్పాల యాదగిరి గారు, అభిన అంబేద్కర్ సంఘం నాయకులు బైరము శివకుమార్ గారు అంస ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారు దేవేందర్ జిల్లా నాయకులు సంబల యాదగిరి గారు, మాల మహానాడు జిల్లా నాయకులు గాలేంక శ్రీనివాస్, పాములపర్తి స్వామి , మాల మహానాడు నాయకులు కప్ప భాస్కర్ వివిధ నాయకులు బెం డ మధు , నూనె కుమార్ యాదవ్ , నరసింహ రెడ్డి , రాం చేంద్రము, నాయకులు నవాజ్ మీరా, శ్రీనివాస్ రెడ్డి ,దయా కర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.జై భీమ్ లతోరా జ్యాంగం వర్ధిల్లాలి.

## వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టొద్దు

**సిద్దిపేట ప్రజాజ్యోతి:** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేయకూడదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 19న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన మాదిగల మహాగర్జన కార్యక్రమం కర పత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 12 లక్షల రూపాయల అభయాస్త పథకం వెంటనే అమలు చేయాలని కోరారు. డప్పు చెప్పు వృత్తిదారులకు నెలకు 4000 రూపాయల పెన్షన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం జనవరి 19న హైదరాబాద్లో నిర్వహించే తలపెట్టిన మాదిగల మహాగర్జనకు సిద్దిపేట నుండి భారీగా తరలి వెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా స్కూటర్ ర్యాలీ చేపట్టి మాదిగల అందరిని సంసిద్ధం చేస్తున్నామన్నారు. జనవరి 19న మాదిగల మహాగర్జనకు సిద్దిపేట జిల్లా నుండి భారీగా మాదిగలందరూ తరలి వెళ్తున్నామన్నారు. మాదిగల అందరూ ఏకమై ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా మహాగర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## పేదలకు వరం సిఎం సహాయ నిధి

* బిఅర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్



**జగదేవపూర్:నవంబర్28(ప్రజాజ్యోతి)** సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిగుళ్ల వాణి అనారోగ్యం కారణంగా కొద్ది రోజుల క్రితం హాస్పటల్ లో చేరారు. అధికంగా డబ్బులు ఖర్చు కాగా స్థానిక గ్రామ బి అర్ ఎస్ పార్టీ నాయకులు మండల యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్ సహకారం తో రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి కి అప్లై చేయగా సిఎం సహాయ నిధి నుంచి రూ. 19,500 మంజూరైన చెక్కును బత్తిని రాజు గౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మండల బి అర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్ మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పేద ప్రజలకు ఎంతగానోఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ వ్యయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఎంతో మంది పేద ప్రజలకు చేకూరిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఏ ఒక్క హామీ కూడా నెరవేరాలేదని తెలిపారు. కాంగ్రెస్ మాటలే గాలి మాటలని మాటలు తప్ప చేతలు గాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చెక్కల రాములు,రాగుల పెద్ది రాజు, చిక్కుడు నర్సింగరావు,బి మరి అశోక్, చక్కల కనకయ్య, గజం కనకరాజు, పర్వతాలు అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో జిల్లా ప్రథమ స్థానంలో..

**వివేకానంద పాఠశాల విద్యార్థులు రామాయంపేట**



**ప్రజా జ్యోతి నవంబర్ 28** మెదక్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ పరిజ్ఞానంనకు సంబందించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో రామాయంపేటకు చెందిన వివేకానంద విద్యాలయం విద్యార్థులు ఆర్.విష్ణు (10వ తరగతి), బి.సిరివదన (9వ తరగతి), డి. సారిక (8వ తరగతి) లు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు డిసెంబర్ నెలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో మెదక్ జిల్లా తరపున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా డీఈవో రాధా కిషన్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.రామ్ కుమార్, గైడ్ టీచర్ రాంప్రసాద్ లు విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా రైతు పండగ

**మెదక్ ( ప్రజాజ్యోతి ), 27 నవంబర్ 2024 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధి ద్యేయంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు, మరియు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చేందుకు రైతు పండగ పేరిట మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా, గురువారం నాడు ఈ రైతు పండగ స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో, కలెక్టర్ రాహుల్ రాజ్ చేత లాంఛనంగా ప్రారంభించబడింది.ఈ సందర్భంగా, జిల్లా వ్యవసాయ అధికారి గత సంవత్సర కాలంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వివరాలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా రైతాంగం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో విజయ వంతంగా అమలు చేయడం జరిగింది అని తెలిపారు.మెదక్ జిల్లా రైతు సంక్షేమ పథకాల విజయాల గురించి వివరించారు.రైతు భరోసా పథకంసంవత్సరం 2023-24: 263,933 రైతులకు194.54కోట్లు రుణ మాఫీ పథకంమొత్తం: 82,294 రైతులకు 604.21 కోట్లు మాఫీ.2వ విడత (1 లక్ష నుండి 1.5 లక్ష వరకు): 21,618 రైతులకు 204.40 కోట్లు.రైతు బీమా పథకం 2023 డిసెంబర్ - 2024 నవంబర్: 1,029 రైతు కుటుంబాలకు 54 కోట్లు చెల్లింపు.4. పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ (2024)మొత్తం పంపిణీ: 5,599 క్వింటాల్స్, 60% రాయితీపై.జీలుగ: 4,017 క్వింటాల్స్.జనుము: 1,582 క్వింటాల్స్.మొత్తం సబ్సిడీ నగదు: 3,10,08,966.లబ్ధిదారులు: 11,027 రైతులు.పంట నష్ట పరిహారం2024: 957 2, 714.17 25 71,44,250 (10 10,000 ).వరి సన్నధాన్యం కొనుగోలువానాకాలం 2024: 307 మంది రైతులకు 3,69,75,232 మద్దతు ధర + 79,68,800 బోనస్ చెల్లింపు.ఈ పండగ సందర్భంగా గౌరవ కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ , మెదక్ జిల్లాలోని రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, ఈ పథకాలు రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని, వాటి అమలులో జిల్లా వ్యవసాయ శాఖ పాటించిన కృషిని ప్రశంసించారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు



* ప్రతిరోజా గంటన్నర పాటు గణితాన్ని సాధన చేయాలి
* వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
* జిల్లాలో ఇప్పటివరకు 1, లక్ష 80వేల,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )28 నవంబర్ 2024** గురువారం, జిల్లాలోని పాపన్నపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం, దాన్ని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించి, మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయా... మెనూ కి సరిపడా గుడ్లు ఉన్నాయా లెవా అని నిర్వాహకులను అడిగారు.ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయని, ఉల్లిగడ్డలు పాడవకుండా గాలికి ఆరబెట్టినట్లు నిర్వాహకులు

**కలెక్టర్ కు వివరించారు.**

వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? ఉదయం అల్పాహారం ఎన్ని గంటలకు పెడుతున్నారు? అని అడిగారు.

ఈ నేపథ్యంలో వారు స్పందిస్తూ.. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని, ఉదయం అల్పాహారం 8:30 గంటలకు పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అభ్యాస దీపికను కచ్చితంగా అనుసరించాలని, ప్రతి రోజూ స్టడీ అవర్స్ లో గంటన్నర పాటు తప్పనిసరిగా అభ్యాస దీపికలోని గణిత శాస్త్రాన్ని సాధన చేయాలని, ఈసారి వంద శాతం ఫలితాలు సాధించాలని, 10/10 జీపీఏ రావాలంటే ప్రతి రోజూ బడికి హాజరు కావాలని, విద్యార్థులకు సూచించారు.

అలాగే ప్రత్యేక తరగతిలో వారంలో నాలుగు రోజులు గణితాన్ని సాధన చేయించాలని, ప్రతిరోజూ స్టడీ అవర్స్ లో రెండు సమస్యలను ఇచ్చి పరిష్కరించేలా చూడాలని, పాత ప్రశ్న పత్రాలను సాధన చేయించాలని టీచర్లను ఆదేశించారు. జిల్లాలో 1,80,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 250 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తివివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి కాగానే అదే రోజు మిల్లులకు తరలించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తి చేసి, opms లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వార్డెన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లోగా హాస్పిటల్ కార్మికుల జీతాలు పెంచాలి

* లేదంటే రాష్ట్ర వ్యాప్త సమ్మె సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



**జహీరాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు తక్షణమే, అసెంబ్లీ సమావేశాలలోగా ప్రభుత్వ నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులు సమ్మె చేయడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. గురువారం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించిన సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పూర్తిగా విస్మరించి పట్టించు కోకుండా వదిలేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ని సక్రమమైన పద్ధతిలో జమ చేయాలని సమస్యలు పరిష్క రించాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వస్తున్న వేతనం లోంచి కూడా కాంట్రాక్టర్లు వేల రూపాయలు కాజేస్తున్నా చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, గతంలో కూడా వేతనాలు పోరాడితేనే పెరిగాయని, పెంచుకున్న చరిత్ర ఉందని, భవిష్యత్తులోనూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ మహి, యూనియన్ (సీఐటీయు) ప్రధాన కార్యదర్శి ఎలీషా నాయకులు పవన్ ముస్తఫా అఖిల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేల రాలుతున్న తెల్ల బంగారం



**జహీరాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )** రైతు బతుకు ఆగమవుతుంది పత్తి రైతు బతుకు మరి దారుణంగా ఉంది. పత్తిని అమ్మబోతే అడవి, పత్తి తెంపబోతే కొరివిలాగా తయారైంది. అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోగా చేతికొచ్చిన పత్తిని తెంపేందుకు కూలీలు దొరకక అయోమయానికి గురవుతున్నారు. ఉన్న పత్తి నేల రాలుతోంది. గ్రామాల్లో కూలీలకు కిలో రూ.15 ఇస్తామన్న కూలీలు దొరకడం కష్టతరమవుతుంది. గురువారం ఝరా సంగం మండలంలోని మేదపల్లి, ఈధుల పల్లి, గినియార్ పల్లి, దేవరంపల్లి, ప్యారవరం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లగా గ్రామాలలో కూలీలు దొరకక పత్తి పొలాల్లోనే ఉండి పోయింది. ఉన్న కొంత పత్తి సైతం నేల రాలుతోంది. పంట చేతికొచ్చే సమయానికి భారీ వర్షాలు కురవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురిసి నప్పటికీ పంట కోత సమ యంలో పక్షం రోజులు భారీ వర్షాలు కురిశాయి. పత్తి పంట ఎకరాకు సుమారుగా 8 క్వింటాలు దిగుబడి వస్తుందని రైతులు ఆశించారు. కానీ ఎకరాకు మూడు లేదా నాలుగు క్వింటాలు మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి వర్షానికి తడిసి ఎండలకు ఎండి బరువు బరువు తగ్గింది. పత్తి బరువు రాక కోతకు కూలీలు దొరకడం లేదు. పత్తి ధర లేకపోవడంతో తీసిన పత్తిని రైతులు నిల్వ ఉంచడం పలు గ్రామాల్లో కనిపించింది. పత్తికి రక్షణగా రైతులు చలికి లెక్క చేయకుండా అక్కడే నిద్రిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 6.96 లక్షల ఎకరాలు వివిధ పంటలు సాగులో ఉంది. అందులో జహీరాబాద్ డివిజన్ పరిధిలో 62 వేల ఎకరాల్లో పత్తి సాగు ఉండగా ఝరాసంగం మండల వ్యాప్తంగా 25,450 వేల ఎకరాలలో సాగు చేశారు.

# ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేస్తా

**వీరభద్ర స్వామిని దర్శించుకొన్న చైర్మన్ చంద్రపాల్**



**కొల్చారం (ప్రజాజ్యోతి )** మండల కేంద్రమైన కొల్చారంలోని స్థానిక వీరభద్ర ఆలయ అభివృద్ధి కి తన వంతు గా లక్ష రూపాయలు అందిస్తానని మెదక్ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరు చంద్రపాల్ హామీ ఇచ్చారు. గురువారం నాడు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ఆలయ పూజారి మహేష్ కుమార్ మంత్రోచ్చరణల మధ్య ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర కలిగిన పురాతన వీరభద్రాలయం మహిమ గలదని స్వామి కొలిచిన భక్తులకు కోరిన కోరికలు నేర వేరుతాయని అన్నారు.త్వరలోనే హామీ ఇచ్చిన లక్ష రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, కండక్టర్ సంగమేశ్వర్, ర్యాగళ్ల ఆనంద్, ఎండుగుల కృష్ణ, జటబోయిన శ్రీశైలం, కమ్మరి దశరథ్, ముత్యం శ్రీనివాస్, ఆరుగొండ అశోక్, విశ్రాంత ఉపాధ్యాయులు,భక్తులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల మహాత్ముడు పూలే

* పేటలో ఘనంగా నివాళులర్పించిన అన్ని పార్టీల ప్రజా సంఘాల నాయకులు

**రామాయంపేట ప్రజాజ్యోతి నవంబర్28** మహాత్మ జ్యోతిబా పూలే134 వ వర్ధంతి కార్యక్రమం ను రామయంపేట పట్టణంలో నాయకులు, ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం పోచమ్మల అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేట నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మొట్టమొదటి సంఘుసంస్కర్త అని, ఈ మహాత్ములు లేకపోయి ఉంటే ఈరోజు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇంతటి ప్రాముఖ్యత దక్కేది కాదని అన్నారు. పూలే దంపతులు గొప్ప సంఘుసంస్కర్తలు అని అన్నారు .అలాగే ఈ మహాత్మాలు పంచిన జ్ఞానమును పునికి పుచ్చుకొని ఇక్కడి ప్రాంత ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, అలాగే బిసి, ఎస్సీ సంఘాల నాయకులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎంఆర్ఎఫ్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మిరెడ్డి సహకారంతో పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన పుల్లబోయిన కమలమ్మకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 33,000 రూపాయల డబ్బులు మంజూరు కాగా గురువారం నాడు లబ్ధిదారురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్కును యువ నాయకుడు పుల్లబోయిన దుర్గేష్ అందజేశారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ని అభినందించిన ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ



**నారాయణఖేడ్:** మహారాష్ట్ర నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి ఎంపీ అభ్యర్థి బలవంత్ రావు రవీందర్ చవాన్ గెలుపులో కీలక పాత్ర పోసించినందున గురువారం ఢిల్లీ లోని పార్లమెంట్ భవన్ లో ప్రియాంక గాంధీ, బలవంత్ రావు రవీందర్ చవాన్ గార్ల ప్రమాణస్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ నీ రాహుల్ గాంధీ అభినందించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో పార్టీ తగిన తగిన సమయంలో పార్టీ గుర్తింపునిస్తుందని రాహుల్ గాంధీ అన్నారని షేట్కర్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్:** మండలంలోని ర్యకాల్ గ్రామానికి చెందిన గైని చంద్రమ్మ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 45,000 రూపాయల చెక్కును స్థానిక ర్యాకల్ వాస్తవ్యులు తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ అందజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి. వారితోపాటు మాజీ సర్పంచ్ రాజు, భూమయ్య, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ బీసీ సంఘం యువత తాలూకా అధ్యక్షులు దత్తుకురుమ, దస్తగిరి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

చొప్పదండి, నవంబర్ 28 ( ప్రజా జ్యోతి):
మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 33 మందికి దాదాపు 10 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను



శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఆయా గ్రామాల్లో అందచేశారు. ఈ సందర్భంగా వారు కష్టకాలంలో తోడుగా వారికి డబ్బులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, చిలుక సంజీవ్, మారం శ్రీనివాస్ యాదవ్, తోడేటి డేవిడ్, కొత్తూరు శంకరయ్య, అడ్డగుంట శంకరయ్య, విద్యాసాగర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో భరోసా

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


చొప్పదండి ,నవంబర్ 28 ( ప్రజాజ్యోతి):
ప్రమాదాలవల్ల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.



గంగాధర మండలం గట్టుభూత్కూరు గ్రామానికి చెందిన బొల్లబత్తిని లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 1.50 లక్షల పరిహారం మంజూరు అయింది. గురువారం కరీంనగర్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భాదిత కుటుంబానికి చెక్కును అందజేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, బైరిశెట్టి సంపత్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థి విజేతకు అభినందనల వెల్లువ

చొప్పదండి, నవంబర్ 28 ( ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుధవారం రినవేబుల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై



నిర్వహించిన వ్యాసరచన పోటీలో తృతీయ విజేతగా నిలిచిన రెవెల్లి పాఠశాల విద్యార్థిని కే.సాహిత్య ను ఆ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాబు,ప్రధాన కార్యదర్శి అంజయ్య లు నోటు పుస్తకాలు బహుమతిగా అందించి అభినందించారు. భవిష్యత్తులో పాఠశాలకు మరిన్ని విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు.చదువులో రాణించే విద్యార్థులకు తమ వంతుగా ప్రోత్సాహం ఎప్పటికీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనందం,ఏఏపిసి చైర్మన్ సునన్య, లావణ్య,ఉపాధ్యాయులు కుమార్, సుమలత,రోజారాణి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

చొప్పదండి ,నవంబర్ 28 ( ప్రజా జ్యోతి):
జిల్లాస్థాయిలో కరీంనగర్ సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ ప్రజ్ఞాపాటవ



పరీక్షలు గురువారం జరిగాయి .ఈ పోటీలలో 16 మండలాల నుంచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందినటువంటి పాఠశాలలటీమ్స్ జిల్లా స్థాయిలో పాల్గొన్నాయి. ప్రతిభాపాటవ పరీక్షలు జిల్లా సమగ్ర శిక్ష సహాయ సహకారాలతో జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల నుంచి చొప్పదండి మండలం అర్నకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు అరవింద్, సాయి శ్రీ హర్షిత్ , శృభునిహాస్ ప్రథమ స్థానంలో రావడంవల్ల రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం పట్ల మండల విద్యాధికారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నర్మద హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో రావాలని జిల్లా పేరు నిలబెట్టాలని కోరారు.

## గర్రెపల్లి గ్రంథాలయానికి 72 పుస్తకాల పంపిణీ

సుల్తానాబాద్ నవంబర్ 28(ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి లోని గ్రంథాలయానికి 72 పుస్తకాలను జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గురువారం గ్రంథాలయానికి అందజేశారు. బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గర్రెపల్లి గ్రంథాలయాన్ని సందర్శించగా గర్రె పెల్లికి చెందిన నిరుద్యోగులు గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు పుస్తకాలు కావాలని చైర్మన్ ను అడగగా వెంటనే స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా గ్రంధాల శాఖ ద్వారా పుస్తకాలను అందించారు యువత నిత్యం గ్రంథాలయాలకు వెళ్లి పేపర్లను పుస్తకాలను గ్రూప్స్ సంబంధించిన పుస్తకాలను అన్ని అందుబాటులో ఉంచడం జరిగిందని ప్రతి ఒక్కరు పాఠకులు వినియోగించుకోవాలని కోరారు.

## ఆకస్మికంగా కస్తూరి గాంధీ బాలికల పాఠశాల తనిఖీ

### - విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మల్లాపూర్ నవంబర్ 28,ప్రజాజ్యోతి:
విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు



స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు.భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల గా కలెక్టర్ వెంటనే కావలిసిన ఎస్టీమేషన్ సిద్ధం చేయాలని



ఆర్డిఓ శ్రీనివాస్ కు ఆదేశించారు.పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని,పాఠశాల నిర్వహణలో కాని,భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్,డిఇఓ రామ్, ఎమ్మార్వో వీర్ సింగ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదావరి మహా హారతి

గోదావరిఖని , నవంబర్ 28(ప్రజాజ్యోతి)
కార్తీక మాసం పురస్కరించుకొని గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర స్థలంలో బుధవారం రాత్రి గోదావరి మహా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహ్వాన సమితి అధ్యక్షకార్యదర్శులు డా.శ్రీనివాస్,డా.లక్ష్మీ వాణి,డెంటిస్ట్ రమ్య చిరంజీవులు మాట్లాడుతూ నదులు పూజనీయమైనవని, ప్రకృతిలోని ప్రతీదీ భగవత్ స్వరూపముగా భావించడం సనాతన సంస్కృతి లో భాగమని,రాయి రప్ప చెట్టు పుట్ట ను పూజించడం అంతర్భాగమన్నారు.నదీ జలాలను పూజించే సంస్కృతి ఋగ్వేదం నుండి భారతీయులు అవలంబిస్తూ వస్తున్నారని , నలంద, తక్షశీల వంటి విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి జ్ఞాన భిక్ష ను అందించాయన్నారు.దురదృష్టవశాత్తు 800 సంవత్సరాలు మొగులుల,విదేశీ పరిపాలనలో భారతీయ సంస్కృతి,జీవన విధానాన్ని విధ్వంసం అయిందని వాపోయారు.కార్తీక మాసోత్సవంలో మహిళలు దీపారాధన చేయడం శుభప్రదమన్నారు. అనంతరంవేద పండితులు ఒజ్జల వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో గోదావరి మాత కు నక్షత్ర హారతి,కర్పూర,ధూప హారతి,ఏక తదితర పంచ హారతులు ఇచ్చారు.హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఈసంపల్లి వెంకన్న,కృష్ణమూర్తి ఉత్సవ సమితి నాయకులు నలుమాసు సత్తయ్య,తాటిపల్లి



వెంకన్న,గుండ మంజుల,అంశాల వీరేశం,పొన్నం ఆంజనేయులు గౌడ్,కోడూరి రమేష్,శైలజ,రజిత,కృష్ణప్రియ,పద్మ పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా చూడండి

### - ఆకస్మికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ
### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మల్లాపూర్ నవంబర్ 28,ప్రజాజ్యోతి:
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.ఈ



మేరకు మల్లాపూర్ మండలంలోని ముత్యంపెట్,కుస్థాపూర్ గ్రామంలో గురువారం సొసైటీ,ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుందో, ధాన్యానికి సంబంధించిన తేమ ఏవిధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు, ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్నం రకం ధాన్యాన్ని కి



ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలు బోనస్ ని జమ చేయాలన్నారు.అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ రఘు వరుణ్,ఎమ్మార్వో వీర్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లైబ్రరీ ఆటోమేషన్ తో సత్వర సమాచార సేవలు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్

గోదావరిఖని , నవంబర్ 28(ప్రజాజ్యోతి)
విద్యార్థులకు మెరుగైన సత్వర సమాచార సేవలు అందించేందుకు లైబ్రరీ ఆటోమేషన్ ఎంతగానో ఉపయోగ పడుతుందని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓర్ఘూ అన్నారు.గురువారం కళాశాల లైబ్రరీలో ఆటోమేషన్ సేవలలో మొదటి దశ ఐన పుస్తకాలకు బార్ కోడింగ్ పక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్వరలోనే సాఫ్ట్వేర్ అఫ్ యూనివర్సిటీ లైబ్రరీస్(సోల్ 3.0)



సహాయంతో పూర్తి స్థాయిలో లైబ్రరీ ఆటోమేషన్ సేవలు అందుబాటులోకి తెస్తామని,లోకల్ హోస్ట్ ద్వారా లైబ్రరీలో ఉన్న ప్రింట్ అండ్ ఇ రిసోర్సెస్ మొబైల్,డెస్క్టాప్ లేదా లాప్టాప్ ద్వారా వేగంగా తెలుసుకొవచ్చని తెలిపారు.విద్యార్థులకు,అధ్యాపకులకు దీని ద్వారా ఎంతో సమయం సేవ్ అవతుందన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ బార్ కోడ్ జెనరేట్ చేసి పుస్తకాలకు అంటించారు.ఈ సందర్భంగా అధ్యాపకులతో పాటు కొంత మంది విద్యార్థులకు బార్ కోడెడ్ ఐ.డి అందజేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ పల్లెర్ల శంకరయ్య,వైస్ ప్రిన్సిపాల్ ఏ.సాంబశివరావు,ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ పి.సవిత,డాక్టర్ శారద,ఎన్ సి సి లెఫ్టనెంట్ బి.తిరుపతి,డాక్టర్ నరేష్,డాక్టర్ సురేష్,ఆంజనేయులు,డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ కిరణ్మయి,జేకేసీ మెంటార్ ఉష రాణి,జాలజ,గురుమూర్తి,ఎం ఏ సేకుర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ కు వాటర్ ట్యాంకులు అందజేత

చొప్పదండి ,నవంబర్ 28 ( ప్రజాజ్యోతి):
చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలోగురువారం జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం 2 వాటర్ స్టోరేజ్ ట్యాంక్ లను అందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం మాట్లాడుతూ లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్య కొరకు, వారి పాఠశాలలో అవసరం ఉన్న సమస్యల ను తీరుస్తామని తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం మాట్లాడుతూ 10 వ తరగతి లో ఉన్నత



స్థానం పొందిన విద్యార్థులకు రివార్డులు అందిస్తామని భవిష్యత్తు లో విద్యార్థిని విద్యార్థుల కు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఇలా అవసరం ఉందని తెలిపిన వెంటనే వాటర్ స్టోరేజ్ ట్యాంక్ లను ఏర్పాటు చేసిన లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ కు,చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ కార్యదర్శి కొల్లూరి జితేందర్, కోశాధికారి వల్లాల జగన్, లయన్స్ క్లబ్ కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ,క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, సభ్యులు తాటికొండ శ్రీనివాస్,తొడుపునూరి లక్ష్మయ్య,దూస రాము,తాటిపెల్లి అంజయ్య, సిరిపురం రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**మంచిమాట**

నోరు జారిన మాట, చేయి జారిన అవకాశం, ఎగిరిపోయిన పక్షి, గడిచిపోయిన కాలం తిరిగి లభించడం దుర్లభం.

## నేషనల్ నెట్ బాల్ పోటీ లకు ఎన్నికైన చొప్పదండి సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు

చొప్పదండి, నవంబర్ 28 ( ప్రజా జ్యోతి): నేషనల్ నెట్ బాల్ పోటీలకు ఎంపికైన చొప్పదండి సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ లోచదువుతున్నటువంటి విద్యార్థులు జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికవడం హర్షదాయకమని అన్నారు. చొప్పదండి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉన్నటువంటి మిగతా విద్యార్థులు కూడా రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడలలో రానించే విధంగా ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకి పెద్ద పీట వేస్తామన్నారు. విద్యార్థులు చదువులలో రాణించడమే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యాంకుమార్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ , విద్యార్థులు పాల్గొన్నారు.



## బాబోయ్ డీజిల్ దొంగలు

### పార్కింగ్ చేసిన వాహనాలే వీరి టార్గెట్
### స్మార్ట్ సిటీ లో పనిచేయని సిసి కెమెరాలు
### గగ్గోలు పెడుతున్న లారీ డ్రైవర్లు
### పోలీస్ పెట్రోలింగ్ నిఘా జాడేది

కరీంనగర్ క్రైం, నవంబర్ 28,ప్రజాజ్యోతి,
బంగారం చోరీ కోసం కన్నాలు వేయడం చూశాం. ట్యాక్సులు తప్పించుకొనేందుకు బంగారం అక్రమ రవాణా గురించి విన్నాం కానీ ఇప్పుడు పెరుగుతున్న ధరలతో డీజిల్ బంగారంలా మారింది.ఈ ఇంధనం ధర రూ.వందకు చేరుకోవడంతో దొంగలు హైవేలపై చోరీలకు తెగబడుతున్నారు.రాత్రి వేళ పార్కింగ్ చేసిన వాహనాలను టార్గెట్ చేస్తూ డీజిల్ చోరిచేసి తక్కువకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు,నగరంలో రోడ్ల పక్కన రాత్రివేళ నిలిపి ఉంచిన లారీల ట్యాంకులకు ఉన్న వైర్లను కట్చేసి ఓ ముఠా డీజిల్ను దొంగిలించుకుపోతోంది.గత కొన్ని రోజులుగా ఈ తంతు కొనసాగుతోంది.దీంతో ఆయా వాహనాల యజమానులు ఉదయం లేచి చూసేసరికి ట్యాంకుల్లో ఆయిల్ లేకపోవడంతో లబోదిబోమంటున్నారు.కరీంనగర్ ఆటోనగర్ లో హైవే పక్కన లీజుకు తీసుకున్న ఓ స్థలంలో ఈ నెల 26న రాత్రి ఆరు లారీలను పార్కింగ్ చేశారు,అలసిపోయిన డ్రైవర్లు నిద్రలోకి జారుకున్నారు.ఇదే అదునుగా డీజిల్



దొంగలురెచ్చిపోయారు. మూడు లారీల ఆయిల్ ట్యాంకర్ల క్యాప్లను,లారీఇండికేటర్ వైర్లను తొలగించి సుమారు 850 లీటర్ల డీజిల్ను పీల్చేశారు,ఈ నెల 27న ఉదయం 3,4 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందంతో స్థానికంగా కలకలం రేపింది. దానికంటే ముందు నాలుగు రోజుల ముందు ఇదే సంఘటన తీగల బ్రిడ్జి వద్ద జరిగింది,నగరంలో డీజిల్ చోరీ జరగడంతో డ్రైవర్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా నుంచి తమను రక్షించాలని పోలీసులను కోరుతున్నారు.లారీ డ్రైవర్లు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేసినట్లు సమాచారం,

**స్మార్ట్ సిటీ లో పనిచేయని సిసి కెమెరాలు**



డీజిల్ చోరీ సంఘటన జరిగిన ప్రాంతం ప్రక్కనే హైవే రోడ్డు ఉన్నది,రాత్రి సమయాల్లో తమ వాహనాలను డ్రైవర్లు పార్క్ చేసి విశ్రాంతి తీసుకుని తెల్లవారుజామున వెళుతుంటారు.స్మార్ట్ సిటీ లో హైవే పరిధిలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ అవి పని చేయకపోవడం వల్లే డీజిల్ దొంగలు సులువుగా డీజిల్ ను దొంగిలించారనేది స్పష్టంగా తెలుస్తుంది.హైవే పై నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచార సేకరణ కోసం జాతీయ రహదారి వెంట ఉన్న అన్ని దాబాలు, హోటల్స్, పంచర్ కొట్లు, షాపుల వద్ద కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు గతంలోనే ఆదేశాలు జారీ చేశారు. అయినా చాలా హోటల్స్, దాబాలు, దుకాణాల వద్ద సరైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఉన్న కెమెరాలు పనిచేయకపోవడం వల్ల దొంగలు చెలరేగిపోతున్నారు.

**పెట్రోలింగ్ నిఘా జాడేది ?**

రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం లేదని దాని వల్లే రహదారి వెంట పార్కింగ్ చేసి ఉన్న వాహనాల నుంచి డీజిల్, పెట్రోల్, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దొంగలు రెండు మూడు రెక్కీలు వేసి అర్ధరాత్రి దాటిన తర్వాత 2 నుంచి 3 గంటల ప్రాంతంలోనే చోరీలు పాల్పడ్డుతున్నట్లు సమాచారం,సులువుగా లారీల నుంచి డీజిల్,బైక్ ల్లోని పెట్రోల్ చోరీ చేస్తున్నారు.రాత్రి సమయంలో పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని బాధితులు,నగర ప్రజలు కోరుతున్నారు,

## ఐఎన్ టియుసి నాయకులు సింగరేణి సమస్యల పై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

కొత్తగూడెం / నవంబర్ 28 ( ప్రజా జ్యోతి) : సింగరేణిలోని పలు సమస్యలపై గురువారం కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ కు



విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , నరసింహారెడ్డి , సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్రావు , జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ ఆల్బర్ట్ , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్తకు ఘన నివాళి...ఎంఎల్ఏ మట్టా.

### ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు.

సత్తుపల్లి నవంబర్28 ప్రజా జ్యోతి. గొప్ప సామాజిక, విప్లవకారుడు, సంఘసంస్కర్త,మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకల ను పట్టడంలో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం,కుల వ్యవస్థ, నిర్మూలన, కులాలకు సమాన హక్కులు, పై పోరాటం చేసి హక్కులు కల్పించారని అన్నారు. సత్యశోధక్ సమాజ్ సొసైటీని ఏర్పాటు చేసి అన్ని హక్కులు ఉండేవిధంగా ఏర్పాటు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని,అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళలు కు విద్య ఉండాలి అని, ప్రత్యేకంగా మహిళల కోసం 1848 పాఠశాలను ఆనాడే ఏర్పాటు చేశారు. ఇలాంటి ఘనమైన వ్యక్తికి నివాళులర్పించడం నా అదృష్టం అన్నారు. నేటి సమాజంలో కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని,ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, తోట సుజలా రాణి, కమల్ పాషా, డిఎన్ చారి,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్ - మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మలి దశ తెలంగాణ ఉద్యమంలో 29 నవంబర్, 2009 తెలంగాణ చరిత్రలో



లిఖించదగిన రోజని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఆ రోజున ఉద్యమ నేతగా కేసిఆర్ చేపట్టిన "దీక్ష దివస్" ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఘనత వారిదన్నారు. తెలంగాణ ప్రజల్ని ఐక్యం చేసి ఏకతాటి మీదకు తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ సారధి కెసిఆర్, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి నేటితో ఉద్యమ విజయానికి పదిహేనేండ్లు పూర్తయిందన్నారు. మహాత్మ గాంధీ స్ఫూర్తితో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు, తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

మొదటిపేజీ తరువాయి..

మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్



పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

## ఆర్ఎంపి ఆసుపత్రిని సీజ్ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో గల అజెయ్ ఆర్.ఎం.పి. ఆసుపత్రి



ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ (6) బెడ్స్ ను ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా వైద్యం చేస్తూ ఉండటం,వచ్చి రాని వైద్యాన్ని అందించటం జరుగుతుంది అని గమనించి ఆర్.ఎం.పి. ని మందలించి అట్టి ఆసుపత్రి సీజ్ చేయటం జరిగింది. పక్కనే ఉన్న మెడికల్ షాప్ నందు మందులను పరిశీలించి, ఫ్రీజ్ లో ఉన్న వాటిని చూసి మెడికల్ షాప్ ఈ విదంగానేనా నడిపేది ఇష్టం వచ్చినట్లు అర్హులైన డాక్టర్ పర్మిషన్ లేకుండా మందుల అమ్మితే డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా ముయిస్తానని హెచ్చరించారు. తదనంతరం ప్రక్కనే ఉన్న ఆర్జెఆర్ హెర్బల్ క్లినిక్ తనిఖీ చేసి రోగులతో మాట్లాడి హోమియో వైద్యమే చేయాలని, ఆలోపతిక్ వైద్యం అందిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు డబ్బు కోసం ఇష్టా రీతిని పరీక్షలు, మందులు, చికిత్సలు చేయరాదని, మానవతా దృక్పధంతో వైద్య సేవలందించి నిరుపేదలను కాపడాలని అన్నారు. తరువాత మయూరి ఆసుపత్రి లో అభార్షన్లు జరుగుతున్నాయానే కంప్లైంట్ మీద తనిఖీ లు చేశారు. ఆపరేషన్ థియేటర్,ల్యాబ్, మందుల షాప్ లను తనిఖీ జరపారు. పి.జి. చెయ్యకుండానే బోర్డు ఎలా పెడతారని హెచ్చరించారు. సంజాయాషి కొరకు ఆదేశించారు, రిజిస్టర్లను పరిశీలించి నియమ నిబంధనలు పాటించకపోతే ఇష్టా రీతిన అభార్షన్లు జరిపినట్లు ఈ సారి కంప్లైంట్ వస్తే ఆసుపత్రిని మూసి వేస్తానని హెచ్చరించారు జిల్లాలో గల ప్రైవేట్ ఆసుపత్రులు నియమ నిబంధనలు పాటిస్తూ నడపాలని, అనవసర టెస్టులు, ఇబ్బడి ముబ్బడిగా మందులు, చికిత్సలు అందిస్తున్నారని ప్రజల నుండి కంప్లైంట్స్ వసున్నాయని ఈ తీరు





మారాలని, పేద ప్రజలకు వైద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకోవద్దని, మానవతా దృక్పధంతో సేవలు అందించాలని, ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపటం మంచిది కాదని, మంచి సేవలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో డీప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ,డాక్టర్ సైదులు, పి ఓ (%జ¬×%) డాక్టర్ చందునాయక్, పి ఓ (%చీజణ%) డాక్టర్ రామారావు, %ణజుమీ% డి ఈ ఎం ఓ సాంబశివరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతి మండల పరిధిలో వారానికి రెండు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**సామాజిక మాధ్యమాల ద్వారా డ్రగ్స్ వాడకం నివారణపై ప్రచారం చేయాలి**

**డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలి**

**డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ ప్రాధాన్యత అంశంగా అధికారులు పని చేయాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి





కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 3 నెలల పాటు డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో బృందాలు ఏర్పాటు చేస్తూ, వారానికి 2 విద్యా సంస్థలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న స్పీకర్లను గుర్తించి డ్రగ్స్ వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి , ఆర్థికంగా కలిగే నష్టాలను వివరించే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సోమవారం నాటికి అవగాహన కార్యక్రమాల్లో ఏం మాట్లాడాలో నిపుణులతో మాట్లాడి ఫైనల్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం గుర్తించాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ అలవాటు ఉన్న వారిని అక్కడ చేర్పించి వారికి అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని, డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కు అరగంట, క్రీడలు ఆడేందుకు అరగంట షెడ్యూల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సమీక్ష లో అదనపు కలెక్టర్, మాట్లాడుతూ, ప్రతి మండలంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.డబ్ల్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, మధిర షేర్ ఎన్.జి.ఓ. డైరెక్టర్ జి. గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు గోపాల్ స్వామి, ఎం. హనుమంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ప్రగల్భాలు...

# అమలులో మాత్రం శూన్యం

మొదటిపేజీ తరువాయి..

దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు. ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో



రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

## డిసెంబర్ 06న ఎరయా లైఫ్‌స్పేస్ 1:10 స్టాక్ స్ప్లిట్

### - ఎబిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ గార్గ్

ఖైరతాబాద్,నవంబర్28(ప్రజాజ్యోతి) : ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ కంపెనీ బోర్డ్ తన 1:10 స్టాక్ స్ప్లిట్ కోసం 6డిసెంబర్2024ని నిర్ణయించినట్లు ప్రకటించిందని ఎబిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ గార్గ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1:10 స్టాక్ స్ప్లిట్ అనగా కంపెనీ 1 ఈక్విటీ షేర్లను సబ్-డివిజన్ విభజనలో కంపెనీ 10 ఈక్విటీ షేర్లుగా విభజించిందన్నారు. కంపెనీ అనుబంధ సంస్థ రూ.250 మిలియన్ వార్షిక కాంట్రాక్ట్ విలువతో బహుళ సంవత్సరాల ఒప్పందాలను విజయవంతంగా పొందినది అని, ఈ కాంట్రాక్టులు హెల్త్‌కేర్, ఇ-కామర్స్, అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ,ఇన్సూరెన్స్ , టెలికాం వంటి వివిధ రంగాలలో వ్యాపార కార్యకలాపాలు, ప్రక్రియ నిర్వహణ కస్టమర్ కేర్ సేవలను కలిగి ఉంటాయని పేర్కొన్నారు. ఎబిక్స్ క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా ఇటీవల పొందిన కాంట్రాక్ట్‌లలో టెలికాం సెక్టార్, ఈ కామర్స్ సెక్టార్, హెల్త్‌కేర్ సెక్టార్, ఆటోమొబైల్ సెగ్మెంట్ ఉన్నాయని, ఈసిజిఎస్ టాటా టెలి బిజినెస్ సర్వీసెస్‌ని సులభతరం చేస్తుందని, సేల్స్ అండ్ కస్టమర్ సర్వీస్ కార్యకలాపాలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. రోజ్గార్ డాట్ కామ్ కోసం వినియోగదారుల అనుభవాన్ని, లావాదేవీ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, కాస్మెటిక్ ఉత్పత్తులలో అమ్మకాలు, కస్టమర్ సేవ కోసం ఎఐ సాంకేతికతను ఉపయోగించుకోవడం, డిటిసి ఈ-కామర్స్ స్పేస్ ఇంక్ నట్ లైఫ్‌స్టైల్‌లో అగ్రగామిగా వేదిక్స్,స్కిన్ క్రాఫ్ట్ బ్రాండ్‌లతో కస్టమైజ్ చేయబడిన ఆఫర్‌లతో జట్టుకట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయుర్వేద జుట్టు సంరక్షణ చర్మ సంరక్షణ పరిష్కారాలు, డేటా ఆధారితం ద్వారా అందం సంరక్షణ పరిశ్రమను మార్చడానికి శ్రమిస్తుందని తెలిపారు. భూపేష్ తాంబే నాయకత్వంలో, ఎబిక్స్‌క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ విభాగం ఐటి,ఐటియేతర రంగాలలో రాణించగలదని నేను విశ్వసిస్తున్నాను అని, వారి బలమైన కస్టమర్ సెంట్రిక్ విధానం వారి విజయానికి కీలకమని, ఖాతాదారుల నుండి ఫీడ్‌బ్యాక్ ద్వారా బలపరుస్తూ కంపెనీ వృద్ధికి దోహదం చేస్తుందని అని ఎబిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ గార్గ్ పేర్కొన్నారు.

## ఏసి, రిఫ్రిజిరేటర్ రిపేర్ కు ఉచిత శిక్షణ

నల్లగొండ, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) స్టేట్ బ్యాంకు ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (ఎస్బిఐ ఆర్సెటీ) ఆధ్వర్యంలో నల్గొండ, సూర్యాపేట, యదాద్రిభువనగిరి జిల్లాల నిరుద్యోగ గ్రామీణ యువకులకు 30 రోజుల పాటు ఏసి, రిఫ్రిజిరేటర్ రిపేర్, సర్వీసింగ్ కు భోజన వసతి తో కూడిన ఉచిత శిక్షణ ను ఇస్తున్నట్లు ఎస్బిఐ ఆర్సెటి డైరెక్టర్ ఈ. రఘుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుండి 45 సంవత్సరముల మధ్య వుండి 10 వ తరగతి పాసైన నిరుద్యోగ గ్రామీణ యువకులు ఎస్బిఐ, ఆర్సెటి రాంనగర్, నల్గొండ యందు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9701009265 సంప్రదించాలని తెలిపారు.

## నేడు దీక్షా దివస్..

మొదటిపేజీ తరువాయి..

శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

## యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

హాజరైన అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ ఫలితాలు 2024 నవంబర్ 23న విడుదలయ్యాయి. మొత్తం 206 మంది అభ్యర్థుల నియామకానికి సిఫార్సు చేయగా, వారిలో 92 సివిల్ ఇంజనీరింగ్, 18 మెకానికల్ ఇంజనీరింగ్, 26 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 70 మంది ఇ అండ్ టి ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. ఎంపికైన వారిలో జనరల్ కేటగిరీలో అత్యధికంగా 71 మంది, ఓబీసీల్లో 59 మంది, ఎస్సీల్లో 34 మంది, ఈడబ్ల్యూఎస్ లో 22 మంది, ఎస్టీల్లో 20 మంది ఉన్నారు. కాగా యూపీఎస్సీ ఈఎస్ఈ 2024 మెయిన్ లో ఉత్తీర్ణత సాధించిన వారిలో రోహిత్ ధోండ్గే మొదటి స్థానంలో నిలవగా, హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్ష జూన్ 2024లో జరిగింది, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ అక్టోబర్ 7, 8, 9, 10, 14, 15, 16, 17, 18, 21, 22, 23, 24, 25, నవంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండో షిఫ్ట చొప్పున రెండు షిఫ్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సంస్థలో 251 ఖాళీలను భర్తీ చేయనుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967